సోమవారం
24 మార్చి
2025

పేజీలు : 06
సంపుటి : 04
సంచిక : 116

TELTEL/2021/81079
ఆంధ్రప్రదేశ్
తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
ఎడిటర్ : అనిల్ కుమార్

హైదరాబాద్ | CIRCULATED FROM TELANGANA AND ANDRAPRADESH

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231




## తెలంగాణ నేతలు సిఫార్సు లేఖలు..

**తిరుమల,అక్షరవిజేత :** తిరుమలలో కొలువు తీరిన శ్రీవారి దర్శనానికి తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలను అనుమతించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో తొలి రోజే తెలంగాణ ప్రజా ప్రతినిధుల నుంచి సిఫార్సు లేఖలు వెల్లువెత్తాయి. ఆదివారం ఒక్క రోజే.. 90 మంది ప్రజా ప్రతినిధులు ఈ సిఫార్సు లేఖలను జారీ చేశారు. తెలంగాణ నుంచి 180 మంది ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలు స్వీకరించేలా తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) వివరాలను నమోదు చేసింది. కూటమి ప్రభుత్వం కొలువు తీరిన అనంతరం తిరుమలలో శ్రీవారి దర్శనానికి తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖను టీటీడీ అనుమతించడం లేదు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలను అనుమతించాలని ఏపీ ప్రభుత్వానికి పలువురు తెలంగాణ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు తరచూ విజ్ఞప్తి చేస్తున్నారు. వీరి విజ్ఞప్తిపై ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారు. దీంతో శ్రీవారి దర్శనం కోసం తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలను స్వీకరించాలని తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయం తీసుకుంది. సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మార్చి 24వ తేదీ నుంచి తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలను తీసుకుని టీటీడీ దర్శనం కల్పించనుంది. అంటే.. సోమవారం నుంచి ఈ పద్ధతి అమల్లోకి రానుంది. అందులో భాగంగా ఆదివారం అంటే.. మార్చి 23వ తేదీన తెలంగాణ ప్రజా ప్రతినిధుల నుంచి సిఫార్సు లేఖలు స్వీకరిస్తా మని టీటీడీ ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు ద్వారా మార్చి 24వ తేదీన స్వామి వారి దర్శనం చేసుకోవాలనుకునే వారు.. ఆ ముందు రోజే.. ఆ సిఫార్సు లేఖలను టీటీడీకి పంపాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలను వారంలో రెండు రోజులు మాత్రమే టీటీడీ అనుమతించనుంది. ఆదివారం, సోమవారం సిఫార్సు లేఖలను తీసుకుని.. సోమ, మంగళవారాలు స్వామి వారి దర్శనం కల్పించనుంది. రూ.300 ప్రత్యేక దర్శనం విషయంలోనూ ఇదే రూలు వర్తిస్తుంది. తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలతో బుధ, గురువారాల్లో రూ. 300 ప్రత్యేక ప్రవేశ దర్శనం కల్పించనుంది. అది కూడా ఒక ప్రజా ప్రతినిధి ఒక సిఫార్సు లేఖను మాత్రమే అనుమతించనుంది. ఒక లేఖపై ఆరుగురికి మించకుండా శ్రీవారి దర్శనం కల్పించనుంది.

## అమర వీరులకు ప్రధాని మోదీ నివాళి..



**న్యూఢిల్లీ అక్షరవిజేత :** భగత్ సింగ్ సుఖ్ దేవ్, రాజ్ గురు. వాళ్ల పేర్లు వింటే చాలు ప్రతి భారతీయుడి గుండె గర్వంతో నిండిపోతుంది. ఈ ముగ్గురూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా భరతమాత కోసం పోరాడిన మహావీరులు. భారతదేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలనే అర్పించారు. అలాంటి త్యాగమూర్తులను ఈ రోజు మన దేశం స్మరించుకుంటుందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. స్వేచ్ఛ, న్యాయం కోసం వారు నిర్భయంగా చేసిన కృషి మనందరికీ స్ఫూర్తి అని ఆయన అన్నారు. ఆ అమరవీరుల చరిత్రను మననం చేసుకుంటూ వారికి ప్రధాని మోదీ ఘనంగా నివాళులర్పించారు. భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు.. ఈ ముగ్గురూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా భరతమాత కోసం పోరాడిన మహావీరులు. వీరి పేర్లు వింటేనే భారతీయుల రక్తం దేశభక్తితో ఉప్పొంగిపోతుంది. అలాంటి దేశభక్తులను ఉరి తీసిన రోజు నేడే. 23 మార్చి, 1931న అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం వారిని ఉరితీసింది. 17, డిసెంబర్ 1928న బ్రిటన్ అధికారి శాండర్స్‌ను హత్య చేయడం, పార్లమెంట్‌లో బాంబులు వేయడం వంటి కారణాలను చూపి ముగ్గురినీ ఉరితీశారు. ఈ నేపథ్యంలోనే ప్రతి ఏటా ఆ రోజును అమరవీరుల దినోత్సవం (షహీద్ దివస్)గా జరుపుకుంటారు. భారతదేశ స్వాతంత్ర్య పోరాటం కేవలం రాజకీయ పోరాటంతోనే కాదు లక్షలాది మంది విప్లవకారుల ప్రాణ త్యాగాలతోనూ ముడిపడి ఉంది. ఎంతో మంది వీరులు నిస్సంకోచంగా, తృణప్రాయంగా భరత మాత కోసం ప్రాణాలను అర్పించారు. అలాగే భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు సైతం దేశ స్వేచ్ఛ కోసం సంతోషంగా ప్రాణాలను త్యాగం చేశారు. వారి ప్రాణ త్యాగాలతో స్వాతంత్ర పోరాటం మరింతగా విజృంభించింది. వారిని ఉరితీశారని తెలుసుకున్న ప్రతి భారతీయుడూ కత్తం తొక్కాడు. లక్షలు, కోట్లుగా రోడ్లపైకి వచ్చి ఆందోళకు దిగారు. ఎట్టకేలకు బ్రిటీష్ సామ్రాజ్య మెడలు వంచి దేశానికి విముక్తి కల్పించారు. భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల బలిదానం దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య పోరాటాన్ని మరింత తీవ్రతరం చేసింది. భారత్ విముక్తికి బాటలు వేసింది.

## కొత్త డీజీపీ ఎంపికపై ప్రభుత్వం కసరత్తు



**అమరావతి, అక్షరవిజేత :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త పోలీస్ బాస్ ఎంపికపై కసరత్తు ప్రారంభించింది.. డీజీపీ ఎంపిక కోసం ఐదుగురు సీనియర్ ఐపీఎస్ అధికారుల పేర్లు కేంద్రానికి పంపింది ఏపీ ప్రభుత్వం.. సీని యర్ ఐపీఎస్ అధికారులైన మాదిరెడ్డి ప్రతాప్.. రాజేంద్ర నాథ్‌రెడ్డి.. హరీష్ కుమార్ గుప్తా.. కుమా ర్ విశ్వజిత్.. సుబ్రహ్మణ్యం పేర్లు కేంద్రానికి పంపించింది ఏపీ సర్కార్.. అయితే, వీరిలో మూడు పేర్లు ఎంపిక చేసి తిరిగి ఏపీ ప్రభుత్వానికి పంపనుంది కేంద్రం..ప్రస్తుతం ఏపీ ఇంఛార్జ్ డీజీపీగా హరీష్ కుమార్ గుప్తా కొనసాగుతోన్న విషయం విదితమే.. డీజీపీగా పూర్తిస్థాయి అదనపు బాధ్య తలు నిర్వర్తిస్తున్నారు. ఇంఛార్జ్‌ల నుంచి పూర్తిస్థాయి డీజీపీ నియామాకానికి మొగ్గు చూపిన రాష్ట్ర ప్రభుత్వం యూపీఎస్సీ ద్వారా డీజీపీని ఎంపిక చేసి రెండేళ్లపాటు కొనసాగించాలని భావిస్తున్నట్టుగా తెలుస్తోంది.. అయితే, అందులో మెరిట్ ఆధారంగా హరీష్ కుమార్ గుప్తా పేరు ఉంటుందని, మరో రెండేళ్లపాటు ఆయనకు పోలీస్ బాస్ అవకాశం లభిస్తుందనే ప్రచారం సాగుతోంది..

## పోరాడి ఓడిన రాజస్తాన్..

హైదరాబాద్‌లో క్రికెట్ ప్రేమికులకు అసలు సిసలైన క్రికెట్ మజా అందింది. ఇరు జట్ల బ్యాటర్లు బౌండరీల వర్షం కురిపించి అభిమానులను అలరించారు. హైదరాబాద్ నిర్దేశించిన భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో రాజస్తాన్ బ్యాటర్లు కూడా ధీటుగానే స్పందించారు. అయితే వారి పోరాటం సరిపోలేదు. దీంతో హైదరాబాద్ చేతిలో రాజస్తాన్ జట్టు 45 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 242 పరుగులు మాత్రమే చేయగలిగింది. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న రాజస్తాన్ జట్టుకు హైదరాబాద్ బ్యాటర్లు చుక్కలు చూపించారు. ముఖ్యంగా ఇషాన్ కిషన్ (47 బంతుల్లో 4 సిక్స్‌లు, 9 ఫోర్లతో 100) మెరుపు శతకంతో తన సత్తా చాటాడు. ఐపీఎల్‌లో తొలి సెంచరీ చేశాడు. ట్రావిస్ హెడ్ (31 బంతుల్లో 3 సిక్స్‌లు, 9 ఫోర్లతో 67) అద్భుత ఆరంభాన్ని అందించాడు. అందరూ సమష్టిగా రాణించడంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 279 పరుగులు చేసింది.

## పోలవరానికి సీఎం చంద్రబాబు



**అమరావతి, అక్షరవిజేత :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్ట్‌ను మరోసారి సందర్శించనున్నారు. మార్చి 27వ తేదీ ఉదయం 10 గంటలకు ఉండవల్లిలోని తన నివాసం నుంచి హెలికాప్టర్‌లో సీఎం చంద్రబాబు పోలవరం చేరుకుంటారు. ఆ రోజు ఉదయం 11.00 గంటలకు ఆయన ప్రాజెక్ట్ సైట్‌కు చేరుకుంటారు. అనంతరం పోలవరం ప్రాజెక్ట్‌ను పరిశీలించి.. ప్రాజెక్ట్ కార్యాలయంలో ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించను న్నారు. ఆ తర్వాత మధ్యాహ్నం 3.00 గంటలకు ఆయన పోలవరం ప్రాజెక్ట్ సైటును సందర్శించనున్నారు. అనంతరం మధ్యాహ్నం 3.15 గంటకు విజయవాడకు సీఎం చంద్రబాబు తిరుగు ప్రయాణం కానున్నారు. ఇక అదే రోజు.. అంటే గురువారం సాయంత్రం ఏ కన్వెన్షన్ సెంటర్‌లో ముస్లిం సోదరులకు ప్రభుత్వం ఇఫ్తార్ విందు ఇవ్వనుంది. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొంటారు. ఆ తర్వాత ఉండవల్లిలోని తన నివాసానికి సీఎం చంద్రబాబు చేరుకొనున్నారు.



### భద్రతా దళాల వాహనాన్ని పేల్చేసి..ఆపై కాల్పులు జరిపిన మావోయిస్టులు

**ఛత్తీస్‌గఢ్ :** బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులు మరోసారి ఉగ్రరూపం దాల్చారు. ఈ క్రమంలోనే పోలీసుల భద్రతా సిబ్బంధి వాహనాన్ని మందు పాతరతో పేల్చేశారు. ఈ దాడిలో నలుగురు సైనికులకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన సైనికులను వెంటనే బీజాపూర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన భూపాలపట్టణం జాతీయ రహదారిపై, గొర్ల నల్ల సమీపంలో చోటు చేసుకుంది. పేలుడు జరిగిన వెంటనే, మావోయిస్టులు సైనికులపై కాల్పులు జరిపారు. దీంతో ఆ ప్రాంతంలో ఇరు వర్గాల మధ్య కాల్పులు జరిగాయి. ఈ ఘటనపై స్థానిక ప్రజలు, భద్రతా బలగాలు తీవ్రంగా ఆందోళన చెందుతున్నాయి.

## గుడ్ న్యూస్..ఎగుమతి సుంకం రద్దు, తగ్గనున్న ఉల్లి ధరలు..



**న్యూఢిల్లీ అక్షరవిజేత :** దేశంలో మధ్య తరగతి ప్రజలకు గుడ్ న్యూస్. త్వరలో ఉల్లి ధరలుమరింత తగ్గనున్నాయి. ఎందుకంటే ఉల్లి ధరలను అదుపులో ఉంచేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అయితే ఈ ఏడాది ఏప్రిల్ 1, 2025 నుంచి ఉల్లిపై 20 శాతం ఎగుమతి సుంకాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయం, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రకటించారు. కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డు శనివారం సాయంత్రం ఈ మేరకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఉల్లిపై ఎగుమతి సుంకాన్ని "సున్నా"కి తగ్గించడంతో ధరలు మరింత తగ్గుతాయని వ్యాపార వర్గాలు భావిస్తున్నాయి. గత నిర్ణయాలు 2023 డిసెంబర్‌లో దేశంలో ఉల్లి ధరలు సంక్షోభాన్ని ఎదుర్కొన్న సమయంలో, కేంద్ర ప్రభుత్వం ఉల్లి ఎగుమతిని పూర్తిగా నిషేధించింది. దీంతో, దేశీయ మార్కెట్లో ఉల్లి ధరలు మరింత పెరిగాయి. అయితే, 2024 మే నెలలో, కేంద్ర ప్రభుత్వం పునఃప్రారంభించిన ఎగుమతులను నియంత్రించినప్పటికీ, కనీస ఎగుమతి ధరను పెంచారు. ఆ క్రమంలో 40 శాతం ఎగుమతి సుంకాన్ని విధించారు. తర్వాత, 2024 సెప్టెంబర్ నెలలో, కనీస ఎగుమతి ధరను రద్దు చేస్తూ, 20 శాతం ఎగుమతి సుంకం విధించారు. ఈ నిర్ణయం, దేశంలో ఉల్లి ధరలను తగ్గించేందుకు, దేశీయ మార్కెట్లో సరఫరా పెరిగే అవకాశాన్ని కల్పించింది. **ఉల్లి ఎగుమతి:** అయినప్పటికీ 2023-24 ఆర్థిక సంవత్సరంలో 17.17 లక్షల టన్నుల ఉల్లిని విదేశాలకు ఎగుమతి చేశారు. మరోవైపు 2024-25 ఆర్థిక సంవత్సరంలో (మార్చి 18 వరకు) 11.65 లక్షల టన్నుల ఉల్లి ఎగుమతి చేశారు. ప్రస్తుతానికి దేశీయ మార్కెట్‌లో ఉల్లి ధరలు గత సంవత్సరాల ఇదే కాలం కంటే ఎక్కువగా ఉన్నప్పటికీ, అఖిల భారత సగటు మోడల్ ధరలు 39 శాతం తగ్గినట్లు చెబుతున్నారు. ఇదే సమయంలో, గత ఒక నెలలో అఖిల భారత సగటు రిటైల్ ధరలు 10 శాతం తగ్గినట్లు మార్కెట్ వర్గాలు తెలిపాయి. **ఉల్లి మార్కెట్ మార్పులు:** ప్రభుత్వం నిర్ణయాల వల్ల, ఉల్లి మార్కెట్లో అనేక మార్పులు వచ్చాయి. 2024 సెప్టెంబర్ నుంచి నెల వారీ ఉల్లి ఎగుమతి పరిమాణం 72,000 టన్నుల నుంచి జనవరి 2025 నాటికి 1.85 లక్షల టన్నులకు పెరిగింది. ఈ ఎగుమతి వృద్ధి, ఉల్లి సరఫరాలో ఒక కీలక మార్పును సూచిస్తుంది. రైతులకు లాభదాయకమైన ధరలను నిర్ధారించడం, వినియోగదారులకు ధరలు అదుపులో ఉంచడం వంటివి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల ఫలితంగా మారుతున్నాయి. రానున్న రోజుల్లో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం, రైతుల పట్ల సానుకూల దృక్కోణాన్ని ప్రతిబింబిస్తుంది.

### స్వాతంత్ర్య సమర వీరులకు సీఎం చంద్రబాబు నివాళి




**అమరావతి అక్షరవిజేత :** భారతజాతికి స్వేచ్ఛా జీవితాన్ని ప్రసాదించడానికి 23 ఏళ్ల వయసులోనే వీరోచిత పోరాటలు చేసి.. యువ హృదయాలపై చెరగని ముద్ర వేసిన స్వాతంత్ర్య సమర వీరులు భగత్ సింగ్ , రాజ్ గురు , సుఖ్ దేవ్ లు ఉరికంబం ఎక్కి ప్రాణత్యాగం చేసిన షహీద్ దివాస్ సందర్భంగా ఆ అమరవీరుల చరిత్రను మననం చేసుకుంటూ వారి సంస్మృతికి నివాళులర్పిద్దామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు.

## జైలు నుంచి విడుదలైన పోసాని కృష్ణమురళి



**గుంటూరు అక్షరవిజేత :** నటుడు పోసాని కృష్ణమురళి బెయిల్‌పై గుంటూరు జైలు నుంచి విడుదలయ్యారు. జైలు నుంచి బయటకు వచ్చిన సమయంలో ఆయన భావోద్వేగానికి లోనయ్యారు. గత నెల 26న పోసాని కృష్ణ మురళి అరెస్ట్ అయ్యారు. ఆయనకు శుక్రవారమే బెయిల్ లభించింది. అయితే బెయిల్ పత్రాలు సమర్పించడం ఆలస్యం అవ్వడంతో నేడు విడుదలయ్యారు..ఇక.. ఫిబ్రవరి 26న ఏపీలోని ఓబులవారిపల్లె పోలీసులు పోసానిని హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకున్నారు. చంద్రబాబు, పవన్, లోకేశ్‌లపై అనుచిత వ్యాఖ్యలు, మార్ఫింగ్ కేసుకు సంబంధించి అరెస్టు చేసిన పోలీసులు.. రాజంపేట కోర్టులో హాజరు పరిచారు. కోర్టు రిమాండ్ విధించడంతో జైలుకు తరలించారు. ఆ తర్వాత.. ఏపీలోని పలు జిల్లాల్లోని పోలీస్ స్టేషన్లలోనూ 16 కేసులు నమోదు కావడంతో పిటి వారెంట్‌పై ఆయా కోర్టుల్లో హాజరుపరిచారు పోలీసులు.

# నేర ప్రవృత్తిని విడనాడాలి సత్ప్రవర్తన తో మెలగాలి





**రౌడీ షీటర్లు భూ దందాలు, సెటిల్మెంట్లు, గొడవలకు దిగితే కఠిన చర్యలు తీసుకుంటాం**
**ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం**
**రౌడీ షీటర్ లో ఆయా గ్రామాలలో రౌడీయిజానికి దిగితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం**
**పిడియాక్ట్ లు, కేసులు నమోదు చేయడం జరుగుతుంది**
**మంగళగిరి రూరల్ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్**

**అక్షర విజేత ప్రతినిధి మంగళగిరి:** రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని,ఎలాంటి గొడవలకు, భూదందాలకు పాల్పడకూడదని మంగళగిరి రూరల్ ఎస్సై సిహెచ్ వెంకట్ హెచ్చరించారు. ఆదివారం మంగళగిరి గ్రామీణ పోలీస్ స్టేషన్లో నార్త్ సబ్ డివిజన్ డిఎస్పి మురళీకృష్ణ ఆదేశాల మేరకు రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. రౌడీ షీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలని, ఎలాంటి గొడవలకు, భూదందా లకు, ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం, దౌర్జన్యాలకు, అసాంఘిక కార్యకలాపాలకు, గ్రామీణ ప్రాంతాలలో విద్వేషాలు సృష్టించకుండా ఉండాలని, అన్ని వివాదాలకు దూరంగా ఉండాలని రూరల్ ఎస్ఐ సిహెచ్ వెంకట్ హెచ్చరించారు. అలా కాకుండా గొడవలు సృష్టించి ప్రజలను భయాందోళనకు గురిచేస్తే పిడి యాక్టు కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన రౌడీ షీటర్లను హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాలలో ఎవరైనా రౌడీషీటర్లు, రౌడీయిజానికి పాల్పడినట్లయితే గ్రామీణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# పంపుల చెరువు పనులు పరిశీలన

**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం) :**పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు 73 కోట్ల రూపాయల వ్యయంతో పబ్లిక్ హెల్త్ ఆధ్వర్యంలో చేపట్టిన పనులు చురుకుగా సాగుతున్నాయి. శాసనసభ్యులు , ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ రెండవ సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు పనులను పరిశీలించారు ఈ మూడు నెలలు కష్టపడి పనిచేసి వర్షాలు వచ్చేలోపు మట్టి పనులు పూర్తి చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఆలస్యమైతే వర్షాలకు మట్టి కరిగిపోయి మళ్లీ పనులు మొదటి వస్తాయని దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రజారోగ్య శాఖ అధికారులు, కాంట్రాక్టర్లు పనిచేయాలన్నారు. 54 ఎకరాల కడియపు చెరువులో కుంచనపల్లి వద్ద రెండవ పంపులు చెరువు నిర్మాణం చేపట్టారు. 40 ఎకరాల్లో పూర్తిగా ఆర్సిసి కాంక్రీట్ నిర్మాణంతో చెరువు పనులు చేపడతారు. మంచినీరు నిల్వ ఉండేవిధంగా చెరువు గర్భంలో సిలిండర్ నమూనాలో పైల్స్ ఏర్పాటు చేస్తున్నారు. ఆరు మీటర్ల లోతులో చెరువు మధ్యలో ర్యాంప్ నిర్మిస్తున్నారు. 8.5 మీటర్ల కింద గట్టు ఎత్తులో రెండున్నర అడుగుల మందంతో దీన్ని ఏర్పాటు చేస్తున్నారు. 11 మీటర్ల నుంచి 18.15 మీటర్ల వరకు రిటర్నింగ్ వాల్



నిర్మిస్తారు. పంపులు చెరువు రెండు దశల్లో నిర్మాణం చేపడతారు. చెరువు గర్భంలో ఫౌండేషన్ నుంచి గట్టు వరకు మొత్తం కాంక్రీట్ పనులు చేపడతారు. అధిక వర్షాలు, తుఫానులు , వరదలు తట్టుకునే విధంగా ఆధునిక సాంకేతికతతో చెరువును నిర్మిస్తారు. చెరువు గట్టున 5.5 మీటర్ల వెడల్పుతో ట్యాంకు చుట్టూ రోడ్డు నిర్మాణం చేపడతారు. దీంతోపాటు పంపిణీ చెరువు చుట్టూ డ్రైనేజీ కూడా నిర్మిస్తారు.980 మిలియన్ల లీటర్ల సామర్థ్యంతో చేపట్టే చెరువు పనులకు అమృత పథకం మొదటి దశలో రూ. 31.64 కోట్లు నిధులు మంజూరు అయ్యాయి. రెండవ దశలో మంజూరైన రూ 41.79 కోట్ల నిధులు మంజూరయ్యాయి. విడుదల కావలసి ఉంది. వచ్చే ఏడాదికి చెరువు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకో వాలని ప్రతి వారం పనులను పర్యవేక్షిస్తానని ఎమ్మెల్యే చెప్పారు. ప్రజారోగ్య శాఖ ఏఈ బ్రహ్మ తేజ , జనసేన నాయకులు కాళ్ల గోపికృష్ణ , జనసేన పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు అడబాల నారాయణ మూర్తి,తాడేపల్లిగూడెం పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశి, మండల అధ్యక్షులు అడప ప్రసాద్,పెంటపాడు మండల అధ్యక్షులు పుల్ల బాబి,ఎన్,వి. సత్యనారాయణ, పాలూరి వెంకటేశ్వరరావు, గుండుమోగుల సురేష్, మైలవరపు రాజేంద్ర ప్రసాద్, పిడుగు రామ్మోహన్ బ్రదర్స్, మద్దాల మణికుమార్, అడబాల మురళి, శ్రీ పైబోయిన వెంకటరామయ్య, అడ్డగర్ల సూరి,గట్టిం నాని, చేపల రమేష్, బైనపాలెపు ముఖేష్, ములగాల శివ, కాజులూరి మల్లేశ్వరరావు, సోమశంకర్ పాల్గొన్నారు.

# ఆర్టీసీలో పదోన్నతులు కల్పించాలి

**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా, బ్యూరో (తాడేపల్లిగూడెం):**ఆర్టీసీలో ఆరేళ్లుగా పెండింగులో ఉన్న ఉద్యోగుల పదోన్నతులకు మార్చ్ నెలాఖరులోగా ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని , లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడతామని ఎపిపిటిడి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు , అమరావతి జేఏసీ సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు హెచ్చరించారు.స్థానిక సూర్యవంశీ ఎంక్లేవ్‌లో రీజినల్ అధ్యక్షుడు ఎన్.వి.ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా రీజినల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. దామోదరరావు మాట్లాడుతూ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ఆరేళ్లు గడిచినా ప్రభుత్వ ఉద్యోగులుగా ఆర్టీసీ సిబ్బందికి ప్రమోషన్లు ఇవ్వలేదని , దాదాపు మూడు వేలమంది సిబ్బంది ప్రమోషన్ల కోసం ఎదురు చూస్తున్నారని వివరించారు. పనిష్మెంట్ల విషయంలో చిన్న చిన్న ఇబ్బందులున్న నేపథ్యంలో వాటిపై అనుమతులు కోరుతూ ఎపిపిటిడి కమిషనర్ ద్వారకా తిరుమలరావు వేసినకేసు, న్యాయ సలహా కోసం అటార్నీ జనరల్ వద్ద పెండింగులో ఉందని,పదోన్నతుల కోసం ఎదురు చూస్తున్న మూడు ,వేలమంది సిబ్బంది దీనిపై ఆందోళన చెందుతున్నారన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు చొరవ తీసుకొని పదోన్నతులకు వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని దామోదరరావు డిమాండ్ చేశారు. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని , లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఆర్టీసి ఉద్యోగులకు 11 వ పిఆర్సీకి సంబంధించిన 24 నెలల బకాయిలు, డిఏ బకాయిలు, సరండర్ లీవ్ డబ్బులు దశలవారీగా చెల్లించాలని ఆయన కోరారు. ఎన్నికలకు ముందు కూటమి నాయకత్వం ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు వెంటనే 12 వ రు%%పిఆర్సీని నియమించాలని, ఇంటెరిమ్ రిలీఫ్ వెంటనే ప్రకటించాలని దామోదరరావు డిమాండ్ చేసారు. ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రధానకార్యదర్శి యం.డి. ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ ఉద్యోగులకు ఉపయోగకరంగా లైదనీ , దానిలో నగదు రహిత సేవలు జరిగేలా చూడాలని కోరారు.ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి. సోమసుందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా మే 20 వ తేదీన తలపెట్టిన జాతీయస్థాయి సార్వత్రిక సమ్మెను జయప్రదం




చేయాలని కోరారు. చేసుకున్న ఒప్పందాన్ని అమలు చేయాలని కోరుతూ మార్చ్ 24,25 తేదీల్లో బ్యాంక్ ఉద్యోగులు సమ్మె తలపెట్టారని, భవననిర్మాణ కార్మికులు మార్చ్ 28 న పార్లమెంటు ఎదుట ధర్నా నిర్వహిస్తున్నారని, పీఆర్సీ కోసం ఉద్యోగులు , కార్మికులు ఉద్యమిస్తున్నారని, వేర్వేరు సమస్యలపై పోరాడుతున్న కార్మిక , ఉద్యోగ వర్గాలు ప్రభుత్వంపై విస్తృత ఐక్యతతో పోరాటాల్లో కలిసి పాల్గొనాలని ఆయన కోరారు.సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల బీమారావు మాట్లాడుతూ జిల్లాలో కార్మికోద్యమ నిర్మాత అమరజీవి ఎంవీఎన్ కపర్ది పోరాటాలు నిర్వహించిన తాడేపల్లిగూడెంలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించడం గర్వకారణమన్నారు. కార్మిక కోడ్లకు, ప్రైవేటీకరణకు, వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాడాలని పిలుపు ఇచ్చారు. ఆర్టీసీ సిబ్బంది సాగించే పోరాటాలకు పూర్తిగా అండగా ఉంటామని భీమారావు పేర్కొన్నారు.సమావేశంలో ఇ.యు రాష్ట్ర ముఖ్య ఉపాధ్యక్షులు యస్.వి.రావు , ఇ.యు. స్టేట్ ఆర్గనైజింగు సెక్రటరీ యం.డి.ఏ. ఆలీ, విజయవాడ జోన్ జోనల్ కార్యదర్శి వై.శ్రీనివాసరావు మాట్లాడుతూ 2019 లో ఇ.యు గుర్తింపు కాలంలో ఆర్టీసి ఉద్యోగుల ఉద్యోగ భద్రత కోసం ఇచ్చిన సర్క్యులర్ నెంః 01/2019 ను అమలు చేస్తామని అప్పట్లో ఉన్నతాధికారులు హామీ ఇచ్చారని, క్రింది స్థాయి అధికారులు అందరూ సర్క్యులర్ ను అమలు పరచి ఆర్టీసి ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.సమావేశంలో ఏఐటీయూసీ ఏరియా కమిటీ అధ్యక్షుడు ఓ.వి. రాజు, కార్యదర్శి మందలపర్తి హరీష్ , ఇ.యు జిల్లా కార్యదర్శి అల్లం నారాయణ, జోనల్ మెంబర్లు అరుణ , ఎం.ఆర్.పి.రాజు, జిల్లాలోని నాలుగు డిపోల అధ్యక్ష, కార్యదర్శులు, గ్యారేజ్ నాయకులు, జిల్లా నాయకులు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

**ఇయు కార్యాలయానికి శంకుస్థాపన!**

తాడేపల్లిగూడెంలో ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ నూతన కార్యాలయ నిర్మాణం కోసం రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు శంకుస్థాపన చేసారు. యాభై ఏళ్ల క్రితం యూనియన్ నిర్మించిన భవనం శిథిలం కావడంతో దాని స్థానంలో అదే స్థలంలో నూతన భవనాన్ని నిర్మించాలని యూనియన్ తలపెట్టింది. శంఖుస్థాపన అనంతరం అక్కడనుండి కార్మికులు భారీ ర్యాలీగా సమావేశమందిరానికి తరలి వెళ్లారు.ఈ సందర్భంగా నాలుగు డిపోలకు చెందిన యన్.యం.యు కార్యకర్తలు 24 మంది రాష్ట్ర నాయకుల సమక్షంలో ఎంప్లాయిస్ యూనియన్ లో చేరారు.

# దేవాలయాలలో పక్షులకు ధాన్యపు కంకులు, త్రాగునీరు ఏర్పాటు

**అక్షర విజేత అనకాపల్లి::** ఎండాకాలంలో మండెఎండలకు అన్నివసతులూ ఏర్పాటు చేసుకోగల మనుసులె గింగురులెత్తి పోతున్నారు,అలాంటిది నోరులేని పక్షులు,పసువులు ఏపాటి,పసువులకు అవి మనకు ఉపయోగపడుతున్నాయనె ఆలొచనతొ వాటికి తిండి నీరు ఏర్పాటు చేస్తున్నాం,కాని పక్షులు మాత్రం వాటి తిండి గింజలు అవె సంపాదించుకోవాలి మరి ఎండాకాలంలో బయట తిరిగే పక్షులు ఎండబారిన పడి ప్రాణాలు పోగొట్టుకుంటున్నాయి,ఇలాంటి తరుణంలో పర్యావరణాన్ని కాపాడె పక్షిజాతులను కాపాడుకోవాలనె ఉద్దేశంతో అనకాపల్లి లొ గ్రీన్ క్లబ్ వారి ఆద్వర్యంలో దేవాలయాల్లో పక్షులకు ధాన్యపు కంకులు,మంచినీటితొ నింపిన మట్టిపాత్రలను, పక్షి గూడులను ఏర్పాటు చేశారు,ప్రతీ ఒక్కరూ పక్షిజాతిని కాపాడుకునె విధంగా తీవ్ర ఎండల ధృష్ట్యా వాటికి దేవాలయాలలొను,మన డాబాలపైన వాటికి అందుబాటులో ఉండె విధంగా తిండిగింజలు,నీరు,గూడు ఏర్పాటు చేయాలని గ్రీన్ క్లబ్ సభ్యులు ప్రతీ ఒక్కరికీ విజ్ఞప్తి చేశారు, కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అనకాపల్లి ఎంపీ వ్యక్తి గత సహాయకులు విజయ్ నాయుడు పాల్గొన్నారు.



# పసల కృష్ణభారతి అస్తమయం



**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:**గాంధేయ వాది,స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబానికి చెందిన పసల కృష్ణభారతి (92) ఆదివారం తెల్లవారుజామున హైదరాబాద్ నాగోల్ స్నేహపురి కాలనీలోని స్వగృహంలో మరణించారు. పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు పసల కృష్ణమూర్తి- అంజలక్ష్మి దంపతుల రెండో కుమార్తె ఆమె. జీవితాంతం గాంధేయవాదిగా ఉంటూ, గాంధీజీ ప్రవచించిన విలువలతోనే జీవించారు. పలు విద్యాసంస్థలకు నిధులు అందించారు. దళితుల్లో విద్యావ్యాప్తికి కృషిచేశారు. గోశాలలకు భూరి విరాళాలు సమకూర్చారు.అవివాహితగా ఉన్న కృష్ణభారతికి నలుగురు అన్నదమ్ములు, ముగ్గురు అక్కచెల్లెళ్లు.2022 జులైలో భీమవరంలో జరిగిన అల్లూరి సీతారామరాజు విగ్రహావిష్కరణలో కృష్ణ భారతిని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సత్కరించి ఆమెకు పాదాభి వందనం చేసి ఆశీస్సులు తీసుకున్నారు.బ్రిటిష్ ప్రభుత్వం పెట్టిన తీవ్ర ఆంక్షలను ధిక్కరించి భీమవరం సబ్ కలెక్టర్ కార్యాలయంపై జెండా ఎగురవేసిన ఘటనలో కృష్ణమూర్తి దంపతులకు 1932 జూన్‌లో కఠిన కారాగారవాసం విధించారు.ఈ ఘటన సౌత్ బర్డోలీ తిరుగుబాటుగా పేరు పొందింది.గుజరాత్‌లోని బర్డోలీలో సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ చేపట్టిన తిరుగుబాటు చర్య చరిత్ర ప్రసిద్ధమైంది. జైలు శిక్ష విధించిన సమయంలో అంజలక్ష్మి ఆరు నెలల గర్భిణి. అయినా బ్రిటిష్ ప్రభుత్వం కనికరించలేదు.జైలులోనే ఆమెకు కృష్ణ భారతి జన్మించారు.కారాగా రంలో జన్మించిన శ్రీకృష్ణుణ్ణి, స్వతంత్ర భారతి ఆకాంక్షను గుర్తు చేస్తూ ఆమెకు తల్లిదండ్రులు కృష్ణ భారతి అని పేరుపెట్టారు. అన్నప్రాశన కూడా తోటి ఖైదీల సమక్షంలో జైల్లోనే జరిగింది. తొలి 10 నెలల బాల్యం కారాగారంలోనే గడిచింది. పడమర విప్పర్రు లోని తమ యావదాస్తినీ స్వాతంత్ర్య పోరాటం కోసం కృష్ణమూర్తి దంపతులు త్యాగం చేశారు. పశ్చిమలో జరిగిన గాంధీ జీ పర్యటనలో కృష్ణమూర్తి ఆయనకు వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేశారు.వినోబాభావే భూదానో ద్యమంలోనూ పాలుపంచుకుని స్వగ్రామంలో దళితులకు ఇళ్ల పట్టాలు ఇప్పించారు జీవిత పర్యంతం కుష్టువ్యాధిగ్రస్తులకు,అభాగ్యులకు సేవచేశారు.కడవరకూ గాంధేయ విలువలతో జీవించారు.

# విజయవంతంగా రీ సర్వే



**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా (తాడేపల్లిగూడెం):** గ్రామాలలో భూ తగాదాలు లేకుండా రైతులు సమస్యలను పరిష్కరించినందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ సర్వేను రెవిన్యూ సిబ్బంది విజయవంతంగా పూర్తి చేయడం అభినందనీయమని నవాబుపాలెం సర్పంచ్ మద్దుకూరి గంగ భవాని పేర్కొన్నారు. మండలంలోని నవాబ్ పాలెం లో నిర్వహించిన రీ సర్వే పైలెట్ ప్రాజెక్టు ముగింపు సభకు. ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మద్దుకూరి ధనరాజ్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పైలట్ ప్రాజెక్ట్ నవాబుపాలెంలో విజయవంతంగా ముగియటం హర్షనీయమన్నా రు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కాళీ కృష్ణ, మండల సర్వేయర్ చక్రవర్తి సిబ్బంది పాల్గొన్నారు.

# బలుసులమ్మ జాతరకు ఘనంగా ఏర్పాట్లు



**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా (తాడేపల్లిగూడెం):** తాడేపల్లిగూడెం పట్టణ గ్రామ దేవత బలుసులమ్మ తల్లి అమ్మవారి జాతరను భక్తుల సహకారంతో ఈ ఏడాది ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నామని స్థానిక శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ చెప్పారు. 2014లో జాతర నిర్వహించమని 11 సంవత్సరాల తర్వాత అమ్మవారి జాతరకు శ్రీకారం చుట్టామన్నారు. భీమవరం మావుళ్ళమ్మ అమ్మవారి ఆలయ ఆస్థాన వేద పండితులు శ్రీ బ్రహ్మశ్రీ ఈమని ఎక్కడ రామచంద్ర సోమయాజీ ఘనాపాటి బ్రహ్మోత్సవంలో జాతర సాగుతుందన్నారు.ం

# నెరవేరిన కల



**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (పెంటపాడు):**కాలవ దాటడానికి ఇబ్బంది పడుతున్న ప్రజలను దృష్టిలో పెట్టుకుని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ తన సొంత నిధులతో బల్లకట్టు ఏర్పాటు చేశారు.పెంటపాడు మండలం రాయిపాడు లోని కాలువపై ఏర్పాటు చేసిన గట్టును జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే బొలిశెట్టి ఆదివారం ప్రారంభించారు.బల్ల కట్టు రవాణా సౌకర్యాన్ని కల్పించిన ఎమ్మెల్యేను గ్రామస్తులు అభినందించారు. అనంతరం డ్వాక్రా భవనాన్ని వారు ప్రారంభించారు. కార్యక్రమంలో పెంటపాడు ఇన్చార్జ్ ఎమ్మార్వో సీతారత్నం, తాడేపల్లిగూడెం ఎమ్మార్వో సునీల్ కుమార్, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ, బిజెపి మీడియా జిల్లా కన్వీనర్ నరిసే సోమేశ్వరరావు పాల్గొన్నారు.

## దాతల సహకారం మరువలేనిది





**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో :**స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణ అభివృద్ధిలో దాతలు సహకారం మరువలేనిదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. పాఠశాల ప్రాంగణంలో చేపట్టిన పనులను ఆయన పరిశీలించారు. లోతట్టుగా ఉన్న ప్రాంగణాన్ని వాకింగ్ ట్రాక్ కి క్రీడలకు ఉపయోగపడే విధంగా తయారు చేయడంపై నిర్వహణ బాధ్యతలు తీసుకున్న ఎన్ వి సత్యనారాయణ మిత్ర బృందాన్ని అభినందించారు. రాబోయే రోజుల్లో పాఠశాల ప్రాంగణం మొత్తం అభివృద్ధి చేసి ప్రాంగణంలోనే ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం సహకరించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు, తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన ప్రముఖులను ఆయన అభినందించారు. ఆయనతోపాటు ఎన్ వి సత్యనారాయణ మరియు జిల్లా పరిషత్ హై స్కూల్ అభివృద్ధి కమిటీ సభ్యులు వారితోపాటు పాలూరి వెంకటేశ్వర రావు,మైలవరపు రాజేంద్రప్రసాద్,అడబాల నారాయణమూర్తి,వర్తనపల్లి కాశీ, మారం వెంకటేశ్వరరావు,కాళ్ళ గోపి, గుండుమోగుల సురేష్,మైలవరపు పెదబాబు,అడ్డగర్ల సూరి, పైబోయిన వెంకటరామయ్య,అడబాల మురళి, చేపల రమేష్,బైనపాలెపు ముఖేష్ పాల్గొన్నారు.

## ఉగాది ఉత్సవాలకు అంకురార్పణ



**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** పట్టణ గ్రామ దేవత బలుసులమ్మ తల్లి ఉగాది ఉత్సవాలకు ఆదివారం అంకురార్పణ చేశారు.పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు కొండ్రెడ్డి శశికుమార్ శైలజ దంపతులు ముందుగా గోపూజ,గణపతి పూజ చేసి అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం పెద్ద శివాలయం నుండి గరగలకు రజక సోదరులచే సంప్రోక్షణ చేసి ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి తీసుకువచ్చి పూజా కార్యక్రమం నిర్వహించారు తెలుగుదేశం పార్టీనియోజకవర్గ ఇన్చార్జి వలవలబాబ్జి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు చేశారు.

## జాతీయస్థాయి పోటీలకు బధిరుల ఎంపిక హర్షణీయం ..

**ఎమ్మెల్యే అంజిబాబు.....**



**అక్షరవిజేత,భీమవరం :** హర్యానాలో ఏప్రియల్ 9 నుంచి 25వ తేదీ వరకు జరిగే జాతీయస్థాయి బధిరుల (మూగ చెముడు) క్రికెట్ పోటీలకు 16 మంది ఎంపిక కావడం అభినందనీయమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. జిల్లా అసోసియేషన్ నుంచి ఎంపికైన బధిర క్రీడాకారులను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే అంజిబాబు ఆదివారం అభినందించారు. జిల్లా బధిర అసోసియేషన్ గౌరవాధ్యక్షులు చెరుకువాడ రంగసాయి, అధ్యక్ష, కార్యదర్శులు ఏం కే రాజు, సిహెచ్ తాతారావు మాట్లాడుతూ 3 సార్లు బధిర క్రీడాకారులు రాష్ట్ర అంతరాష్ట్ర పోటీల్లో పాల్గొన్నారని, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే క్రీడాకారులను ప్రోత్సహిస్తూ బాంబే స్వీట్స్ అధినేత పొత్తూరి బాపిరాజు రూ 10 వేలు సహకారం అందించారని తెలిపారు. కార్యక్రమంలో వబిలిశెట్టి రామకృష్ణ, భీమాల శ్రీరామ్మూర్తి, కారుమూరి సత్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.ం

## ఆర్.ఎం.పి మరియు పి ఎం పి లకు అవగాహన సదస్సు.....



**అక్షరవిజేత,భీమవరం:** పశ్చిమగోదావరి జిల్లా భీమవ రంలో 23- 3- 25 ఆదివారం ఆర్.ఎం.పి మరియు పి.ఎం.పి గ్రామీణ వైద్యుల సర్వసభ్య సమావేశం జరిగినది. ఈ కార్యక్రమానికి భీమవరం మిత్ర మెడికేర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కి చెందిన వైద్యులు డాక్టర్ చుండూరి సాయి బాబు, డాక్టర్ చుండూరి మల్లేశ్వరి, డాక్టర్ చుండూరి విక్రాంత్, డాక్టర్ చుండూరి ప్రియాంక, డాక్టర్ ప్రశాంత్ నాయుడు, కర్ర డాక్టర్ వర్ధన్ కాకులపాటి, డాక్టర్ మురళి ఆరేటి ముఖ్య అతిథులుగా విచ్చేసి ఆర్.ఎం.పి మరియు పి.ఎం.పి గ్రామీణ వైద్యులకు గ్యాస్టిక్ సమస్యలు మరియు చర్మ వ్యాధుల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భీమవరం ఆర్.ఎం.పి మరియు పి.ఎం.పి అసోసియేషన్ అధ్యక్షులు మల్లు వలస మణికుమార్ కార్యదర్శి ఉండపల్లి రాంబాబు ట్రెజరర్ మాగంటి వెంకట సూర్య ప్రసాద్ ఉపాధ్యక్షులు తోట శంకర్రావు, పంచదార సూరిబాబు గౌరవ స్పీకర్ పేరేచర్ల అచ్యుతరామరాజు సహాయ కార్యదర్శిలు పులకండం శివరామకృష్ణ, దొంగ బాలరాజు, బొక్క బాల బాలాజీ మరియు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్,రాజ్ గురు,సుఖదేవ్ ఆశయాలను కొనసాగిస్తాం





### భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ యాక్ట్ అమలు చేయాలి

**అక్షరవిజేత,బద్వేల్/నెల్లూరు బ్యూరో :** బద్వేల్ పట్టణంలోని భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి సిపిఐ ఏ ఐ వై ఎఫ్ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. స్వాతంత్ర సమరయోధులు, విప్లవ యువకిశోరులు భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్‌ల భగత్‌సింగ్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ మాట్లాడుతూ ...భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల యొక్క పోరాట స్ఫూర్తితో విద్యార్థి, యువజన సమస్యల పరిష్కారం కొరకు రాజీలేని పోరాటాలు కొనసాగిస్తామన్నారు, అతి చిన్న వయసులో వారు దేశ సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన రియల్ హీరోలని కొనియాడారు, నాడు స్వేచ్ఛ స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, లౌకికవాద పరిరక్షణ కొరకు అనేకమంది ప్రాణ త్యాగాలు చేసిన వారిలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లని గుర్తు చేసుకున్నారు, నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం వారి రాజకీయ స్వలాభం కోసం కులాలకు,మతాలకు మధ్య చిచ్చు పెడుతూ పబ్బం గడుపుతున్నారని అన్నారు. యువత భవిష్యత్ తరాల కోసం నాడు స్వాతంత్రోద్య మంలో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయులు చరిత్ర కలిగిన దేశం మనదని అలాంటిది నేడు మన దేశంలోని ప్రభుత్వ సంస్థలను సైతం ప్రైవేట్ పరం చేస్తూ యువత యొక్క శ్రమను కార్పొరేట్ రంగాలకు ఊడిగం చేసేటు వంటి కుట్రను బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం పన్నుతోం దని అన్నారు, దేశానికి వెన్నెముక లాంటి రైతులను సైతం ఆందోళన బాట పట్టే విధంగా చేసిన ఘన చరిత్ర బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వానికే దక్కుతుందన్నారు, బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టడానికి భగత్ సింగ్,రాజ్ గురు సుఖదేవ్ యొక్క పో రాట స్ఫూర్తితో విద్యార్థులను,యువకులను చైతన్య పరిచి నిరం కుశ వైఖరితో నడుస్తున్న బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వా నికి వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగిస్తామని కేంద్ర ప్రభుత్వా న్ని హెచ్చరించారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భగత్‌సింగ్ జయం తి వర్ధంతిలను అధికారికంగా జరపాలని అదేవిధంగా భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ యాక్ట్ అమలుచేయాలని వార న్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పి బాలు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పి. ప్రభాకర్ ఏఐవైఎఫ్ పట్టణ కార్య దర్శి నవీన్. జిల్లా సమితి సభ్యులు పడిగ వెంకటరమణ. పొంగూ రు.నాగ రాజ్ డిహెచ్‌పిఎస్ పట్టణ కార్యదర్శి మునిరత్నం.పాల్గొన్నారు.

# దివ్యాంగుల ముఖాల్లో చిరునవ్వులు చూశాం







### పండుగలా ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లు పంపిణీ
### ఆత్మకూరులో దివ్యాంగులకి ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లు పంపిణీ చేసిన ఎంపీ, మంత్రి, ఎమ్మెల్సీ

**అక్షరవిజేత,ఆత్మకూరు/నెల్లూరు బ్యూరో :**రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి సారథ్యంలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ కార్యక్రమం ఆత్మకూరు లో అట్టహాసంగా నిర్వహించడం జరిగింది.విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు రూ. 60 లక్షలు విలువచేసే 150 ఎలక్ట్రిక్ మోటార్ ట్రై సైకిళ్లు మంత్రి ఆనం, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర పంపిణీ చేయడం జరిగింది. వికలాంగుల వద్దకు వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటూ ప్రతి ఒక్కరిని మంత్రి, ఎంపీ, ఎమ్మెల్సీ ఆప్యాయంగా పలకరించారు.ఒక్కొక్కరికి రూ. 40వేలు విలువచేసే ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ ను ఉచితంగా అందజేయడం పట్ల తమ హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ నేతలకు దివ్యాంగులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్రిపాడు తెలుగు దేశం పార్టీ మండల కన్వీనర్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు, మాజీ అధ్యక్షులు శాఖమూరి నారాయణ నాయుడు, పుట్టం బ్రహ్మానందం రెడ్డి,యర్రమళ్ళ చిన్నారెడ్డి,కొనంకి శ్రీనివా సులు నాయుడు,కిష్టపాటి మధుసూదన్ రెడ్డి,యలగాల వెంకటేశ్వ ర్లు, పాళెం పోలయ్య,అన్నవరపు నారాయణ రెడ్డి, ఒంగోలు శ్రీనివాసులు రెడ్డి,గుడాల శ్రీనివాసులు,తంగేడుపల్లి శ్రీనివాసులు, గుమ్మారవీంద్రారెడ్డి,శాఖాపురం సురేష్,దుద్దుగుంట శ్రీనివాసులు రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దోషులను వెంటనే శిక్షించాలి





**అక్షర విజేత జీలుగుమిల్లి:**తూర్పుగోదావరి జిల్లా, నల్లజర్ల మండలం, దూబచర్ల గ్రామం, గాంధీ కాలనీలో దారుణ సంఘటన జరిగింది.భారత రత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తుతెలియని దుండగులు అవమానించారు. విగ్రహానికి చెప్పుల దండ వేసి,దుండగులు తమ దుశ్చర్యకు పాల్పడ్డారు ఈ చర్య స్థానికులను,దళిత సంఘాలను తీవ్ర ఆగ్రహానికి గురిచేస్తుంది.ఈ ఘటనకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలియజేశారు.ఏలూరు జిల్లా, జీలుగుమిల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన తెలిపారు. జై భీమ్ జై భీమ్ అంటూ నినాదాలు చేస్తూ నిరసనకారులు రాస్తారోకో నిర్వహించి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.అంబేద్కర్ విగ్రహానికి జరిగిన అవమానంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్,గంగాధర్, సాయి, జాన్ మోషే, లక్ష్మణరావు, నరసింహ, దుర్గాప్రసాద్, దేవ లక్ష్మణరావు, జగదీష్, అరుణ్, అక్షయ్, రాఘవులు, రవితేజ, పండు, సీతయ్య, అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు. అలాగేఈ ఘటనకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# గోపాలపట్నం కళా సేవాపీఠం ఉగాది పురస్కారాలు

**అక్షర విజేత గోపాలపట్నం::**నిస్వార్థ సేవలే ఎవరికైనా మంచి గుర్తింపు తెస్తాయని అందుకు నిదర్శనం గోపాలపట్నం కళా సేవ పీఠం అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు విశాఖ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గణబాబు అన్నారు, గోపాలపట్నం కళా సేవవాపీఠం 2025 సంవత్సరపు ఉగాది పురస్కారాల వేడుకల కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా పాల్గొన్న గణబాబు మాట్లాడుతూ ఎలాంటి స్వార్థం లేకుండా నిస్వార్ధంగా మన సంస్కృతి సంప్రదాయాల కళలను ప్రోత్సహిస్తూ కళాకారులను గౌరవించడం వారిని పురస్కారాలతో సత్కరించడం అభినందనీయమని అన్నారు,జిల్లాలోనే ఇలాంటి క్రమశిక్షణ కలిగిన సంస్థ లేదని ఈ సంస్థ విశాఖ జిల్లాకే ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు,ఈ సంస్థకు రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు రావాలని ఆకాంక్షించారు,అనంతరం ప్రముఖ కార్టునిస్ట్ మరియు గత 35 ఏళ్లుగా జర్నలిస్టు రంగంలో విశేష సేవలు అందించిన గోపాల పట్నానికి చెందిన అనుపోజు అప్పారావు కు ముఖ్య అతిథి చేతుల మీదుగా 2025 ఉగాది పురస్కారంతో ఘనంగా సత్కరించారు,అలాగే వివిధ స్వచ్ఛంద సంస్థల్లో చురుగ్గా పాల్గొంటున్న రైల్వే యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ కొంతం నూకరాజేశ్వరరావుకు,విద్యాసంస్థల అధినేత ఎన్నో ఏళ్లుగా ఎంతోమందికి విజ్ఞానం అందిస్తున్నటువంటి పెద్ద మల్ల నవీన్ కుమార్‌కు కూడా ఉగాది పురస్కారాలతో ఘనంగా సత్కరించారు,ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు నందవరపు సోములు, గౌరవ అధ్యక్షులు చందు సుబ్బారావు, అధ్యక్షులు గోరపల్లి బంగార్రాజు,ప్రధాన కార్యదర్శి కొంతం నూకరాజేశ్వరరావు, మాజీ అధ్యక్షులు గోరకల రామదాసు, రైల్వే శ్రామిక యూనియన్ నాయకులు జి శ్రీరామ్మూర్తి, పి జాకబ్ రాజ్ ,తెలుగుదేశం నాయకులు అజయ్ బాబు మిద్దె అప్పారావు మొదలగువారు కళా సేవాపీఠం చేస్తున్న సేవా కార్యక్రమాలపై ప్రసంగించారు,కమిటీ సభ్యులు కొప్పిశెట్టి వెంకట్, ఎం. ఎన్ .వి. శ్రీనివాస్, వల్లూరి జగదీష్ చంద్రశేఖర్ ,ముదుపాక శివ ,ఎల్.ఐ.సి. ప్రసాద్ ,బల్ల రమణ, చింతల మల్లేశ్వర ప్రసాద్ మహిళా నాయకులు కంపర రాజ్యలక్ష్మి, నాగలక్ష్మి మొదలగు వారితోపాటు పీఠం సభ్యులు అందరూ పాల్గొన్నారు.



విజేత
సోమవారం 24 మార్చి 2025
హైదరాబాద్



# అంబేద్కర్ పై జరుగుతున్న దాడులను ఖండిస్తున్నాం...

**తూగో జిల్లా ఘటనపై భీమవ రం అంబేద్కర్ సెంటర్ లో నిరసన తెలిపిన బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ రాష్ట్ర నాయకులు...**



**అక్షరవిజేత,భీమవరం:**రాష్ట్రంలో దుష్ట శక్తులు భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై చేస్తున్న దాడులను ఖండి స్తున్నామని బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ పౌం డర్,కన్వీనర్ కోనా జోసెఫ్ అన్నారు. ఆదివారం అంబే ద్కర్ సెంటర్ లో బిఆర్ అంబే ద్కర్ ఆశయ సాధన కమిటీ అధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు.జోసెఫ్ మాట్లా డుతూ తూర్పు గోదావరి జిల్లా నల్లజర్ల గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి గుర్తు తెలియని దుండ గులు చెప్పుల దండ వేసి అవమానించారని, ఆ దుండగులను అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు ఈది రవి కుమార్ మాట్లాడుతూ ఈ ఘటనపై చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని, చెప్పులు దండలు వేయడం దారుణమని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కేసి రాజు, సంపత్, ఇల్లూరి సంపత్, గాతల సందీప్, మీసాల జయరాజు, కొండేటి రాజు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# యువ పారిశ్రామిక వేత్తలుగా మరాలనే వారు తరలిరండి...
# డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి



**అక్షరవిజేత,. జంగారెడ్డిగూడెం:-**మండలంలో యువత తరలిరండి.. సాయిల సత్యనారాయణ..రేపు 25వ తేదీన జంగారెడ్డిగూడెం లోని సూర్య కల్యాణ మండపంలో జరిగే ప్రధానమంత్రి ఉపాధి కల్పనా అవగాహన కార్యక్రమం చింతలపూడి శాసనభ్యులు సొంగా రోషన్ కుమార్ నిర్వహిస్తున్నారని ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్న ఆసక్తి గల యువతీ యువకులు పెద్దఎత్తున రావాలని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డా.దాసరి శ్యామ్ చంద్ర శేషు పిలుపునిచ్చారు.ఈరోజు సాయంత్రం జంగారెడ్డి గూడెం మండల టిడిపి అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ అధ్యక్షతన మండల కమిటీ సర్వసభ్య సమావేశం నిర్వహించా రు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు మాట్లాడుతూ చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీన జంగారెడ్డిగూడెం లోని సూర్య ఫంక్షన్ హాల్ నందు ప్రధానమంత్రి స్వయం ఉపాధి కల్పన (%ఆవీజు-ఱ%) అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమానికి సంబంధిత అధికారులు బ్యాంకు అధికారులు ప్రజాప్రతినిధులు అందరూ హాజరై యువ పారిశ్రామిక వేత్తలుగా ఎదగడానికి ఏవిధంగా లోన్లు కోసం దరఖాస్తు చేసుకోవాలి, సబ్సిడీ ఎలా పొందాలి ఎలాంటి అవకాశాలు ఉన్నాయి, ఏవిధమైన పరిశ్రమ లు స్థాపించుకోవచ్చు వంటి సమగ్ర వివరాలు తెలియజేస్తారు అని తెలిపారు.అలాగే శేషు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి 18 ఏళ్ళు నిండి కనీసం 8వ తరగతి చదివిన ప్రతి ఒక్కరు అర్హులు అని, కాబట్టి ఇలాంటి సువర్ణ అవకాశం నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఒక్క యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని అని కోరారు. మండల అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇలాంటి కార్యక్రమం నిర్వహిం చడం మొట్టమొదటిసారిగా జరుగుతుంది అని గౌరవ ఎమ్మెల్యే ఈ ప్రాంతం లో యువతి యువకులను యువ పారిశ్రామిక వేత్తలుగా చేయడానికి కృషి చేస్తున్నారు అని కాబట్టి దీన్ని ప్రతి ఒక్కరూ వినియోగించు కోవాల ని తెలిపారు..ఈకార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి కుక్కల మాధవరావు, మాజీ జెడ్పిటిసీ శీలం రామచంద్రరావు, బూసా సత్యనారాయణ, ముళ్ళపూడి శ్రీను, లింగాల సత్యనారాయణ, ఆలపాటి రాము, గోలి అనిల్,కంకిపాటి.భార్గవ్ పాల్గొన్నారు.

# అటవీ మీద అధికారం ఆదివాసీలకే ఉండాలి: ఆదివాసీ జెఎసి







**అక్షర విజేత,మారేడుమిల్లి:**అటవీ మీద అధికారం ఆదివాసీలకే ఉండాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి డిమాండ్ చేసింది. ఆదివారం రంపచోడవరం డివిజన్ పరిధిలోని మారేడుమిల్లి మండలం దేవరాపల్లిలో ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం జిల్లా కన్వీనర్ రామారావు దొర అధ్యక్షతన జరిగింది.ఆ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ అటవీశాఖ ఆగడాలు నానాటికీ పెరిగిపోతున్నాయని,అవసరాల నిమిత్తం వంటచెరకు అటవీ నుండి తెచ్చుకున్న అటవీ చెక్ పోస్టులు పెట్టి డబ్బులు వసూలు చేస్తున్నారని,కాల్వలలో ఇసుక తెచ్చుకుంటే కాసులు అడుగుతున్నారు లేదంటే కేసులు పెడుతున్నారని,మన్యంలో టూరిజం పేరుతో రిసార్ట్స్ కట్టి ఆదివాసీసంస్కృతి,సాంప్రదాయాలకు విరుద్ధంగా నడుస్తున్నా యని,మారేడుమిల్లి అటవీ ప్రాంతం అభయారణ్యం ప్రకటించ డంవల్ల ఈ ప్రాంతంలో ఉన్న ఆదివాసీలు నిర్వాసితులౌతార ని,పోలవరం నిర్వాసితులకు పరిహారం చెల్లించడంలో ప్రభుత్వా లు విఫలమయ్యాయని,ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతంలో పీసా చట్టం ప్రకారం గ్రామసభ తీర్మానమే అత్యున్నతమైనది.పీసా చట్టం పార్లమెంట్ తో సమానమని,భూబదాయింపు నిషేధ చట్టం ప్రకారం ప్రభుత్వం కూడా నాన్ ట్రైబల్ అని సమత జడ్జిమెంట్లో సుప్రీం కోర్టు చెప్పిన విషయం గుర్తు చేసారు.ఆదివాసీలకు కావాల్సిన వాటిని పీసా చట్టం ప్రకారం గ్రామసభలో తీర్మానం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్ మొడియం శ్రీనివాసరావు, మొట్టడం రాజబాబు,బంగారు వెంకటేశ్వర్లు,తెల్లం శేఖర్,జాతీయ కమిటీ సలహాదారు పొడియం పండుదొర,రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు కాగల శ్రీనివాస్,కొర్ర మల్లేశ్వరరావు, సురేష్,కేశవ్, పల్లాల రాజ్ కుమార్ రెడ్డి,మట్ల కృష్ణారెడ్డి,కారం రామన్న దొర, సర్పంచ్ వెలుగూరి లచ్చిరెడ్డి,మాజీ ఎంపీటీసీ కానెం విజయలక్ష్మి, కత్తుల వెంకటరమణారెడ్డి,శారపు రాజన్న దొర,కత్తుల రత్నారెడ్డి, ఆదివాసి జేఏసీ రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి చవలం శుభ కృష్ణ దొర,ఆదివాసీ జేఏసీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మడకం వరప్రసాద్‌దొర,కారంశంకురమ్మ,శీలంకృష్ణ,చవలం పద్మావతి ,పొడియం లక్ష్మణ్,సోడే రాఘవయ్య,భద్రాచలం దుర్గారెడ్డి కత్తుల ఆది రెడ్డి,కుంజం అగ్గి దొర తదితరులు పాల్గొన్నారు.

# రైస్ పుల్లింగ్ పేరుతో కోట్ల రూపాయలు దోపీడి

**అద్భుత శక్తులు ఉన్నాయంటూ గారడీ చేసిన వైసీపీ జడ్పిటిసి హరినాధ రాజు**
**కోట్లు పోగొట్టుకొని తీవ్ర మనస్తాపం చెందిన ములగలంపాడు సర్పంచ్ రాజేష్ బాబు..**
**వైసిపి పార్టీలో కుమ్ములాటలు- ఒకరు జడ్పిటిసి, ఒకరు గ్రామ సర్పంచ్.**



**అక్షరవిజేత,. లింగపాలెం:-**మండలంలోని వైసీపీ జడ్పిటిసి హరినాధ రాజు తనకు ఆశ చూపి 1 కోటి 30 లక్షల రూపాయలు తీసుకొని మోసం చేసాడని ములగలంపాడు సర్పంచ్ రాజేష్ బాబు మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశారు. రైస్ పుల్లింగ్ పేరుతో తనను ఘరానా మోసం చేశాడని, వైసీపీ జడ్పిటిసి పై మార్చి 18వ తేదీన డీజీపీకి ఫిర్యాదు చేశానని తెలిపారు. జడ్పిటిసి చేసిన మోసాలు దగాలు వెనుక వ్యక్తిగతంగా నాతో పాటు అనేకమంది ప్రజలు మోసపోయారని ఆవేదన వెలిబు చ్చారు. ఒంగోలులోని 22 ఏ భూములు తనకు ఇప్పిస్తానని మాటలు చెప్పి డబ్బులు తీసుకొని కొంతకాల వ్యవధి తర్వాత ఇదంతా మోసం అని తెలుసుకున్న తర్వాత డబ్బులు ఇవ్వమని అడిగితే ఇదిగో ఇస్తాను అదిగో ఇస్తానంటూ కాలయాపన చేసి మొహం చాటేసాడని అన్నారు. నేను గత నెలలో డిజిపికి ఫిర్యాదు చేసిన మాట వాస్తవమేనని నన్నారు. నేను అసైన్డ్ భూములు కాజేసానని నా మీద అసత్య ప్రచారాలు చేస్తున్నారని అది వాస్తవం కాదని అన్నారు. మా కుటుంబం మా తాతగారు పేరిట సుమారు 70 ఎకరాలు పేద ప్రజలకు పంచామని అన్నారు. మా కుటుంబం ఎలాంటిదో మా గ్రామస్తులను అడిగి ఎవరైనా తెలుసుకోవచ్చు అన్నారు. తాతల కాలం నుండి దాన ధర్మాలు, పేద ప్రజలకు సహాయాలు మేము చేస్తున్నామని అన్నారు. కోటి రూపాయలకు పైగా నేను వ్యక్తిగతంగా జడ్పీటీసీ చేతిలో మోస పోయానని అన్నారు. నేనే కాదు ఇలాంటి గారడీ వాళ్ళ చేతిలో మోసపోయిన జాబితా చాంతాడంట ఉందని రాజేష్ అన్నారు.

# అగ్నిమాపక కేంద్రంలో బహిరంగ వేలం పాటకు ఆహ్వానం...

**జిల్లాఅగ్ని మాపక అధికారి సి.హెచ్ సూర్య ప్రకాశరావు...**



**అక్షరవిజేత,భీమవరం:**భీమవరం అగ్నిమాపక కేంద్రం లో ఉన్నటువంటి 1,2,3,4,5 లిస్టులలో ఉన్న పాడయిన వివిధ రకము లైన అగ్ని మాపక పరికరములు, పర్స నల్, రెస్క్యూ, జనరల్ ఎక్విప్మెంట్, అగ్ని మాపక వాహనం యొక్క పాడైన విడి భాగాలు, అగ్ని మాపక వాహనం యొక్క బ్యాటరీలను తేది.29.03.2 025న భీమవరం అగ్ని మాపక కేంద్రంలో ఉదయం గం. 10:30 లకు బహిరంగ వేలం వేయను న్నట్లు అగ్నిమాపక కేంద్రం, భీమవరం సహాయ జిల్లాఅగ్ని మాపక అధికారి సి.హెచ్ సూర్య ప్రకాశ రావు ఒక ప్రకటనలో తెలిపారు.కావున ఔత్సాహకులు వేలం పాటలో పాల్గొనవలసినదిగా కోరారు.అలానే వేలం పాటలో పాటను దక్కించుకున్న వారు అదే రోజు పూర్తి పైకమును చెల్లించి, వస్తు సామాగ్రిని తీసుకొని వెళ్ళగలరని కోరారు. ఎటువంటి ముందుస్తు సమాచారం లేకుండా వేలం నిలిపి వేయుటకు లేదా రద్దు చేయు అధికారం జిల్లా విపత్తు స్పందన మరియు అగ్ని మాపక అధికారి కి కలదు.

# పర్యాటక కేంద్రాలను సందర్శించిన స్కౌట్ గైడ్స్ శిక్షణ విద్యార్థులు...



**అక్షరవిజేత,భీమవరం :** క్రమశిక్షణ ఏకాగ్రత దేశభక్తితో స్కౌట్ ఎన్ సీసీ, ఎన్ఎస్ఎస్ దోహదపడతాయని, జాతీయ భావాలను పెంపొందిస్తాయని ఆంధ్రప్రదేశ్ స్కౌట్ గైడ్స్ శిక్షణ ఎల్ఓసి (అమరావతి) డి ఎల్ నారాయణ అన్నారు. గత రోజులుగా భీమవరం బ్రౌనింగ్ జూనియర్ కళాశాలలో 192 మందికి స్కౌట్ గైడ్స్ పై శిక్షణా శిబిరాన్ని నిర్వహించగా ఆదివారం పర్యాటక కేంద్రాలను సందర్శించారు. దీనిలో భాగంగా 125 అడుగుల విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు, మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానం, పెద అమిరం జైన్ దేవాలయాలను సందర్శించారు. నారాయణ మాట్లాడుతూ స్కౌట్ బాల్యం నుంచి శిక్షణ పొందితే జీవిత గమనంలో ప్రతిభ పాటవాలలో ముందుంటారని, దేశ వ్యాప్తంగా వేలాది పాఠశాలలో స్కౌట్ గైడ్స్ శిక్షణ పొంది సేవా కార్యక్రమాలలో పాల్గొంటున్నారని అన్నారు. చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ నేను కూడా పాఠశాల విద్యార్థిగా స్కౌట్ గైడ్స్ శిక్షణ పొందనని, స్కౌట్ తో సమన్వయ శాంతి స్వభావాలు కలుగుతాయని అన్నారు. గరల్స్ ఎల్ వోసి అమృత జ్యోతి (మహబూబ్ నగర్) తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ బెట్టింగులో ఆడుతున్న వారిపై ఎస్సై కుటుంబరావు హెచ్చరిక

**ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లు జరుగుతున్న నేపథ్యంలో ఎవరైనా బెట్టింగ్ లకు పాల్పడితే అలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామన్న చింతలపూడి ఎస్సై కుటుంబరావు**



**అక్షరవిజేత,.చింతలపూడి:-**చింతలపూడి మండలం వ్యాప్తంగా క్రికెట్ బెట్టింగ్ పాల్పడుతున్న వారిపై ప్రత్యేక నిఘా పెడుతున్నాం.గతంలో బెట్టింగులకు పాల్పడిన పాతనేరస్తుల వివరాలను సేకరిస్తున్నాం.ఆన్ లైన్ ద్వారా బెట్టింగ్ కు పాల్పడినా, గుంపులు గుంపులుగా కూర్చుని సెల్ చూస్తూ బెట్టింగ్స్ వేస్తున్న అలాంటి వారి పై కఠినమైన చర్యలు తీసుకుంటాము.కుటుంబ సభ్యు్ాలు తమ బిడ్డలు కానీ, తమ భర్తలు కానీ క్రికెట్ బెట్టింగ్ ఆడుతు న్నారని సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్కు వచ్చి ధైర్యంగా ఫిర్యాదు చేయవచ్చు.క్రికెట్ బెట్టింగ్ వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి అంతేకాకుండా క్రికెట్ బెట్టింగ్‌లో డబ్బులు పోగొట్టుకుని అనేక మంది సూసైడ్ చేసుకుం టున్నారని తల్లిదండ్రులు గుర్తించాలి.క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న అటువంటి వారు ఎవరైనా నీకు తెలిస్తే ఈ నెంబర్ 9440796675 కి సమాచారం ఎవరిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం. అని ఎస్ఐ కుటుంబరావు విజ్ఞప్తి చేశారు

# నేడుకోటనందూరు మండలం సంవత్సరం యొక్క అంచనా బడ్జెట్ సమావేశం.....

**అక్షర విజేత కోటనందూరు:**కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కోటనందూరు సంవత్సరం యొక్క అంచనా బడ్జెట్ సమావేశము 2024-25 సంవత్సరపు సవరణ బడ్జెట్ మరియు2025-26 సంవత్సరపు అంచనా బడ్జెట్‌కు 24-3- 25 (సోమవారం) ఉదయం 10:30 గంటలకు పాలకవర్గముచే సమావేశము మండల ప్రజా పరిషత్ కార్యాలయ పు సమావేశ మందిరమునందు మండల ఎంపీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీ డీవో వెంకటనారాయణ తెలిపారు.ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్న వాళ్ళని ఎంపీడీవో తెలిపారు.

# రాత్రి 11 తర్వాత పడుకుంటున్నారా.. ఈ వ్యాధుల నుంచి మిమ్మల్నెవ్వరూ కాపాడలేరు..

మారుతున్న జీవనశైలి కారణంగా మన తిండి, నిద్ర విషయంలో కూడా ఎన్నో మార్పులు వచ్చేశాయి. చాలా మంది కారణం ఏదైనా 11 గంటలకు ముందు నిద్రపోవడానికి ఇష్టపడటం లేదు. ముఖ్యంగా యువత ఎక్కువసేపు మేల్కొని ఉండే అలవాటుకు బానిసవుతున్నారు. ఈ అలవాట్లు మీకుంటే అనేక వ్యాధులను ఆహ్వానిస్తున్నట్లే. రాత్రి ఆలస్యంగా నిద్రపోవడం వల్ల అనేక రకాల వ్యాధులు వస్తాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. రాత్రి 11 గంటల తర్వాత నిద్రపోవడం వల్ల మన ఆరోగ్యంపై కలిగే ప్రభావం గురించి నిపుణులు ఏమి చెబుతున్నారో తెలుసుకుందాం.రోజంతా ఆఫీస్ పనిలో బిజీగా ఉండేవారు రాత్రయితే మొబైల్ ఫోన్ తో బిజీగా గడిపేస్తున్నారు. దీంతో వారి నిద్రాసమయం సగానికి కుంచించుకుపోతుంది. ఇది అనేక రకాల సమస్యల ప్రమాదాన్ని పెంచుతుంది. ఈ సమస్యలలో ఒకటి నిద్ర లేకపోవడం, నిజానికి మంచి నిద్ర ఆరోగ్యానికి చాలా ముఖ్యం. ఇది మిమ్మల్ని రోజంతా సంతోషంగా శక్తివంతంగా ఉంచుతుంది. మంచి నిద్ర మన మనస్సు శరీరాన్ని స్వస్థపరచడానికి సహాయపడుతుంది. మంచి నిద్ర ద్వారా శారీరక, మానసిక సమస్యలను నివారించవచ్చు

**రాత్రి 11 గంటల తర్వాత నిద్రపోతే ఏమవుతుంది:**యూరోపియన్ హెల్త్ జర్నల్ ప్రకారం , మంచి ఆరోగ్యానికి 7-8 గంటల మంచి నిద్ర చాలా అవసరం. రాత్రి బాగా నిద్రపోకపోతే, రోజంతా నీరసంగా అనిపిస్తుంది. ఇది కాకుండా, ఇది ఆరోగ్యంపై కూడా చెడు ప్రభావాన్ని చూపుతుంది. ప్రతిరోజూ రాత్రి 11 గంటల తర్వాత నిద్రపోవడం మన శరీరానికి చాలా హానికరం అనేక ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. రాత్రి ఆలస్యంగా నిద్రపోవడం వల్ల నిద్ర నాణ్యత చెడిపోవడమే కాకుండా జీర్ణక్రియ కూడా దెబ్బతింటుంది.

**వైద్యులు ఏమంటున్నారు?:**రాత్రి 11 గంటల తర్వాత పడుకుంటే, మీ శరీరం న్యాచురల్ అలారం అనేది చెదిరిపోతుంది. మీరు గాఢమైన, సౌకర్యవంతమైన నిద్ర పొందలేరని వైద్య నిపుణులు అంటున్నారు. దీని కారణంగా, మీరు ఉదయం నిద్ర లేచినప్పుడు అలసిపోయి, నీరసంగా ఉంటారు. దీనితో పాటు, ఆలస్యంగా నిద్రపోవడం మానసిక ఆరోగ్యాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. రాత్రి పొద్దుపోయే వరకు మేల్కొని ఉండటం వల్ల మనసుకు సకాలంలో విశ్రాంతి లభించకపోవడం వల్ల ఒత్తిడి, ఆందోళన పెరుగుతాయి. దీనివల్ల మానసిక స్థితిలో మార్పులు, చిరాకు ఏకాగ్రత లోపించడం జరుగుతుంది. ఇది మాత్రమే కాదు, మీ ఈ తప్పుడు అలవాటు మీ రోగనిరోధక శక్తిని కూడా బలహీనపరుస్తుంది. నిజానికి, మంచి నిద్ర మీ శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. కానీ మీరు ప్రతిరోజూ ఆలస్యంగా నిద్రపోతే, మీ రోగనిరోధక శక్తి బలహీనపడి అనారోగ్యానికి గురయ్యే అవకాశాలు పెరుగుతాయి

## ఉపవాసం తర్వాత ఖర్జూరమే ఎందుకు?



ముస్లింలు ఈ నెలలో తమ ఉపవాసాన్ని ఖర్జూరం పండు తినడంతో ముగిస్తుంటారు. ముఖ్యంగా సాధారణమైన పండ్లకు భిన్నంగా నలుపు రంగులో ఉండే అజ్వా డేట్స్‌ను ఎక్కువగా తీసుకుంటారు. ఇవి సౌదీ అరేబియాలోని మదీనా ప్రాంతంలో విరివిగా పండుతాయి.రంజాన్ నెలలో ముస్లింలు పగలంతా పచ్చి మంచినీళ్లు కూడా ముట్టరు. చంద్రోదయం తర్వాత మాత్రం ముందుగా ఖర్జూరం పండును అందులోనూ అజ్వా డేట్స్‌ను చాలామంది తీసుకుంటారు. ఎన్నో గంటలు కడుపు ఖాళీగా ఉన్న తర్వాత ఖర్జూరం తినడం వెనుక మతపరమైన ప్రాశస్త్యమే కాదు ఆరోగ్యపరమైన అంశాలూ ముడివడి ఉన్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు.మృదువైన గుజ్జుతో ఉండే వీటి రుచి కూడా మిగతావాటికి భిన్నంగా ఉంటుంది. సాధారణంగానే ఖర్జూర పండ్లలో నీటి శాతం ఎక్కువ. అన్ని గంటలపాటు నీరూ ఆహారమూ లేకుండా ఉండేవారు వీటిని తీసుకుని కాసిన్ని మంచినీళ్లు తాగితే శరీరం నెమ్మదిస్తుంది. డీహైడ్రేషన్‌కు గురవ్వకుండా ఉంటుంది. మహమ్మద్ ప్రవక్త కూడా ఉపవాసాన్ని ఇలాగే వదిలేవారని నమ్ముతారు. దాన్నే ఇప్పటికీ ముస్లింలు పాటిస్తున్నారు. వీటిలో ఉండే సహజ చక్కెరలు రక్తంలో గ్లూకోజ్ స్థాయులు ఒకేసారి పెరిగిపోకుండా చూస్తూనే దేహానికి శక్తినందిస్తాయి.ఈ చక్కెరలు సులభంగా జీర్ణమవుతాయి కూడా.రోజంతా ఉపవాసం ఉన్నాక ఇవి తినడం వల్ల పొట్ట మీద ఒకేసారి భారం పడదన్న మాట! అంతేకాదు,ఈ పండ్లలో పుష్కలంగా ఉండే పీచులు జీర్ణాశయ ఆరోగ్యానికి మేలుచేస్తాయి. ఇందులో ఉండే యాంటి ఇన్‌ఫ్లమేటరీ (వాపుల్ని తగ్గించే) గుణాలు రోజంతా ఖాళీగా ఉన్న పొట్టకు సాంత్వన చేకూరుస్తాయి. వీటిలో ఉండే మెగ్నీషియం, పొటాషియం లాంటి ఖనిజాలు రక్తపోటును, తద్వారా గుండె ఆరోగ్యాన్ని కాపాడుతాయి. అంతేకాదు, తగిన మోతాదులో చక్కెరలు, పీచులు, ఇతర పోషకాలు కలిగి ఉండే ఈ చిన్న పండ్లు సాయంకాలం మొత్తం ఉత్సాహంగా గడిపేందుకు కావలసినంత శక్తినీ అందించగలవు.

## వేసవిలోనూ నాన్ వెజ్ ఫుడ్ లాగించేస్తున్నారా.. వారికి మాత్రం ఇది డేంజరే..



వేసవి కాలం అంటేనే తినే మరియు త్రాగే అలవాట్ల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. తినడంలో, తాగడంలో కొద్ది పాటి నిర్లక్ష్యం కూడా మనకు డేంజరే. దాని పర్యవసానాలను కచ్చితంగా అనుభవించాల్సి ఉంటుంది. వేసవిలో చేపలు, చికెన్, మటన్ లేదా గుడ్లు తినాలా వద్దా అనే ప్రశ్న మాంసాహారుల మనస్సులలో కూడా తరచుగా తలెత్తుతుంది. దీని గురించిన సమాచారం ఇది..ఏ కాలమైనా నాన్ వెజ్ లేకుండా ముద్ద దిగని వారు ఉంటారు. అయితే, అన్ని కాలాలు వేరు. ఒక్క ఎండాకాలం మాత్రం ఆరోగ్యం, ఆహారం పరంగా ఎంతో జాగ్రత్తగా మెలగాల్సిన సమయం. మండే ఎండల్లో మనం తీసుకునే ఆహారం వల్ల కూడా మనం డీహైడ్రేషన్ కు లోనవుతుంటాం. అయితే, మీకు నాన్ వెజ్ ఎంత ఇష్టమైనా కూడా వారానికి ఒకటి రెండు సార్లకే పరిమితం చేయాలని ఎక్కువగా తినేయడం వల్ల ఎన్నో సమస్యలు పుట్టుకొస్తాయని నిపుణుల చెప్తున్నారు. అవేంటో మీరూ తెలుసుకోండి..నిపుణులు ఏమంటున్నారు..వేసవిలో మాంసం తినడం పూర్తిగా మానేయాలి లేదా అతిగా తినడం మానేయాలి. దీనికి కారణం మాంసాహారం అంటేనే జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. దీంతో శరీరంలో వేడి పెరిగిపోతుంది. శరీరం వేడెక్కుతున్న కొద్దీ, మీకు ఎక్కువగా చెమట పట్టడం మొదలవుతుంది.ఇదే కాకుండా, చేపలు, చికెన్, మటన్ లేదా గుడ్లు భారీ ఆహారాలు, మీ కడుపులో ఉండే రసాయనాలు జీర్ణం కావడానికి సమయం పడుతుంది. దీని కారణంగా మీ జీర్ణ ప్రక్రియ మందగిస్తుంది. జీర్ణ ప్రక్రియ చెదిరిపోతే మీకు విరేచనాలు కూడా వచ్చే అవకాశం ఉంది. కడుపునొప్పి అతిసారం సమస్య కూడా రావచ్చు.పెళ్లిళ్లు, ఫంక్షన్లకు కూడా ఇదే సీజన్ కావడంతో కొందరు అక్కడి భోజనం వికటించి అనారోగ్యం పాలవుతుంటారు. ఒకవేళ తినాల్సి వచ్చినా దానికి తోడుగా మజ్జిగ, చలువ చేసే ద్రవ పదార్థాలు, మంచి నీళ్లు, కొబ్బరి నీళ్లు వంటివి బాగా తీసుకోవాల్సి ఉంటుంది. లేదంటే ఇవి మలబద్ధకాన్ని కలిగిస్తాయి.గర్భిణీ స్త్రీలకు చేపలు చాలా ప్రమాదకరం నిపుణుల అభిప్రాయం ప్రకారం, గర్భిణీ స్త్రీలు ఎండాకాలంలో చేపలను చాలా పరిమిత పరిమాణంలో తీసుకోవాలి. చేపలకు వేడి స్వభావం ఉంటుంది. దానిని అధికంగా తీసుకోవడం వల్ల గర్భస్రావం జరగవచ్చు. అయితే, చేపలు తినడం తల్లి మరియు బిడ్డకు ప్రయోజనకరంగా ఉంటుందని నిపుణులు కూడా అంటున్నారు. అందువల్ల వేడిని బ్యాలెన్స్ చేస్తూ మితంగా తీసుకోవడం మేలు. ఇక వేసవిలో వీటి విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాల్సి ఉంటుంది.నాన్ వెజ్ మానేస్తే ఏమవుతుంది..ఎండాకాలం ఒక నెల రోజుల పాటు నాన్ వెజ్‌ను పూర్తిగా మానేసి.. కూరగాయలను తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, సంక్లిష్ట కార్బోహైడ్రేట్లు లభిస్తాయి. ఇవి శరీరంలో శక్తి స్థాయిని పెంచుతాయి. నీరసం తగ్గుతుంది. యూరిక్ యాసిడ్ తగ్గి ఒంటినప్పులు తగ్గుముఖం పడతాయి. మలబద్ధకం ఉన్నవారు వెజిటేరియన్ తీసుకోవడం వల్ల ఈ బాధ నుంచి విముక్తి పొందుతారు. తాజా కూరలు పొట్టను హాయిగా, లైట్ గా ఉంచుతాయి.

## అబ్బాయిలూ.. ఈ టిప్స్ పాటిస్తే మీ స్కిన్ మెరిసిపోతుంది.. ఎప్పటికీ యంగ్‌గా ఉంటారు..

అబ్బాయిల చర్మం అమ్మాయిల చర్మంలా సున్నితంగా, నాజూగ్గా ఉండకపోవచ్చు. అయినప్పటికీ చర్మ సంరక్షణ కోసం జాగ్రత్తలు తీసుకోవాలి. మీ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి సహాయపడే కొన్ని సులువైన స్కిన్ కేర్ టిప్స్..అబ్బాయిల్లో చాలామంది చర్మసంరక్షణపై పెద్దగా దృష్టి పెట్టరు. కానీ, ప్రస్తుతం వాతావరణంలో పెరుగుతున్న కాలుష్యం మీ చర్మానికి తీవ్రంగా హాని కలిగించవచ్చు. మేమైనా అమ్మాయిలమా అని చర్మ సంరక్షణకు తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే అందం సంగతి అటుంచితే ఎండలోని యూవీ రేస్ నేరుగా ముఖాన్ని తాకి లేనిపోని చర్మ వ్యాధులు రావచ్చు. కాబట్టి, అప్పుడప్పుడైనా కింద చెప్పిన టిప్స్ ద్వారా మ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుకునేందుకు ప్రయత్నించండి.

క్లెన్సింగ్:ముందుగా సున్నితమైన క్లెన్సర్ వాడటం ప్రారంభించండి. క్లెన్సింగ్ మీ చర్మంపై ఉన్న మురికి,చెమట, అదనపు నూనెలను తొలగిస్తుంది.మూసుకుపోయిన రంధ్రాలు,చర్మంపై పగుళ్లను పోగొట్టి చర్మాన్ని రిఫ్రెష్ చేస్తుంది. మీ చర్మ రకానికి సరిపోయే సున్నితమైన ఫేస్ క్లెన్సర్‌ను ఉపయోగించండి. రోజుకు రెండుసార్లు దీంతో మీ ముఖాన్ని కడుక్కోండి. ఉదయం లేవగానే ఒకసారి, పడుకునే ముందు ఒకసారి ఇలా తప్పక క్లీన్ చేసుకోవడం అలవాటు చేసుకోండి.

ఎక్స్‌ఫోలియేటింగ్ లేదా స్క్రబ్బింగ్:ఎక్స్‌ఫోలియేటింగ్ లేదా స్క్రబ్బింగ్ వల్ల చర్మం ఉపరితలంపై పేరుకుపోయిన మృత కణాలను తొలగిస్తుంది. నిస్తేజంగా మరిన చర్మాన్ని కాంతిమంతంగా మారుస్తుంది. వారానికి 2-3 సార్లు స్క్రబ్బింగ్ చేస్తే సహజంగానే ముఖం వెలిగిపోతుంది. నాణ్యమైన స్క్రబ్ వాడాలని గుర్తుంచుకోండి. అయితే, అతిగా స్క్రబ్బింగ్ చేస్తే మొదటికే మోసం రావచ్చు. చర్మం పై పొరలు తొలగిపోయి చికాకు, మంట, దురద సమస్యలు రావచ్చు.

మాయిశ్చరైజింగ్:మాయిశ్చరైజింగ్ మీ చర్మాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. పొడిబారటాన్ని నిరోధిస్తుంది. చర్మం త్వరగా ముడతలు పడటం, సాగటం లాంటి సమస్యలు పోతాయి. మీది జిడ్డు చర్మం అయితే ప్రతిరోజూ నూనెలు ఎక్కువగా ఉండని మాయిశ్చరైజర్‌ను ఎంచుకోండి. పొడి చర్మం అయితే ఆయిలీ క్రీమ్ లేదా త్వరగా హైడ్రేట్ చేసే క్రీమ్ రాసుకోండి.

సన్‌స్క్రీన్:సూర్యరశ్మి నుంచి హానికరమైన UV కిరణాల విడుదలవుతాయి. మరీ ముఖ్యంగా వేసవిలో ఇవి నేరుగా మీ ముఖాన్ని ప్రభావితం చేసి చర్మ క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది. అందుకే సన్‌స్క్రీన్ వేసుకోవడం చాలా ముఖ్యం. ప్రతి ఉదయం SPF 30 లేదా అంతకంటే ఎక్కువ ఉన్న సన్‌స్క్రీన్‌ను అప్లై చేసుకోండి. మీరు ఎక్కువసేపు బయట ఉంటే ప్రతి 2 గంటలకు వేసుకోవడం శ్రేయస్కరం.మీరు ఏమి తింటున్నారు.. జీవనశైలి ఎలా ఉంది అనేది మీ చర్మ ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. పుష్కలంగా నీరు తాగుతూ ఉండండి. విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే సమతుల్య ఆహారం తీసుకోండి. ప్రధానంగా ధూమపానం మానుకోవాలి. సరైన నిద్ర, క్రమం తప్పని వ్యాయామం చేయడం ద్వారా మీ చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. నిత్యయవ్వనంగా, ఉత్సాహంగా కనిపిస్తారు.

# డాలింపుట్టు గ్రామంలో మంచినీటి కష్టాలు తప్పవా..







### మంచినీటి కోళ్లాయి తక్షణమే మంజూరు చెయ్యాలి.. మరమ్మతులకు గురైన బోర్ మరమ్మతులు చెయ్యాలి సిపిఎం పార్టీ డిమాండ్..

**అక్షర విజేత అనంతగిరి:**అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం వేంగడ పంచాయితీ డాలింపుట్టు గ్రామంలో సిపిఎం పార్టీ ప్రజా సైతన్య యాత్ర సందర్భంగా సిపిఎం పార్టీ మండల నాయకుడు శివేరి కొండలరావు పర్యటన చేశారు.ఈ సందర్భంగా కొండలరావు మాట్లాడుతూ డాలింపుట్టు గ్రామంలో రెండు సంవత్సరాల నుండి మంచి నీళ్లు లేక చాలా చాలా ఇబ్బంది పడుతున్నారు.గతంలో కలెక్టర్ మరియు పి ఓలకి గ్రీవెన్స్ లో పిర్యాదు చేసాము కాని మంచినీటి కోళ్లాయి పరిస్కారం కాలేదు.ఇప్పటి కైనా మా గ్రామంలో జలజీవన్ మిషన్ పథకం ద్వారా మంచినీటి కోళ్లాయి మంజూరు చేసి మంచినీళ్లు ఇవ్వాలని అలాగే గ్రామంలో గతంలో సోలార్ విద్యుత్ నుండి బోర్ నుండి వాటర్ ఇచ్చేవారు.కాని మరమ్మతులకు గురికావడం జరిగింది.కావున తక్షణమే మంచి నీటి కొళాయి మరమ్మతులు చెయ్యాలి. జలజీవన్ మిషన్ పథకం ద్వారా మంచినీటి కోళ్లాయి మంజూరు చేసి గిరిజన ప్రజలకు మంచినీళ్లు అందించాలని కొండలరావు డిమాండ్ చేశారు.లేని యెడల అనంతగిరి ఎంపీడీఓ ఆఫీస్ లో జరిగే గ్రీవెన్స్ లోప్రజలందరూ కలిసి ధర్నా చేస్తామని అన్నారు.ఈ కార్య క్రమంలో గిరిజన సంఘం నాయకులు పాంగి రాజారావు, చప్పి సింహాద్రి,పాంగి రామన్న,పాంగి రమేష్,పాంగి సుమిత్ర,పాంగి వరలక్మి,గ్రామస్తులు మరియు పాల్గొన్నారు.

# రాత్రి సమయాల్లో టార్చ్ లైట్లతో చేపల వేట ప్రాణాలతో చెలగాటం







**అక్షర విజేత దేవీపట్నం:**అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజవర్గం దేవీపట్నం మండలం గండి పోచమ్మ గోదావరి పోలవరం ప్రాజెక్టులో గత రెండు నెలలుగా పోచమ్మ గండి, కె.వీరవరం, పూడిపల్లి, దేవీపట్నం, మంటూరు గోదావరిలో చిన్న సైజు చేప పిల్లలు వేట. నక్కపల్లి, కొవ్వూరు పరిసర ప్రాంతాల నుంచి వచ్చి గోదావరి వద్ద గుడారాలు ఏర్పాటు చేసుకుని అక్రమంగా గోదావరిలో వలలు వేసి చీరమేను చాప పిల్లలను వేట సాగిస్తూ లక్షల రూపాయలు సొమ్ములు చేసుకుంటున్నారు. సంబంధిత శాఖ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదు అంటూ పలు విమర్శలు వెల్లివెత్తుతున్నాయి. చేప పిల్లలను ధర్మగోలు బాక్సుల్లో ఐసు వేసి ప్యాక్ చేసి బొలెరో, ఆటో వాహనాల మీద సీతానగరం మీదగా రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్ నుంచి ట్రైన్ మీద కాకినాడ నుంచి ఇతర రాష్ట్రాలకు సరఫరా జరుగుతుందని కొందరు అంటున్నారు.వేటాడించే వేటగాళ్లు అమాయక గిరిజనులకు రూపాయి పాపాయి ఎర్ర చూపించి ముసురుమిల్లి, దావనపల్లి, ఎం.రావిలంక ఆర్ అండ్ ఆర్ కాలనీ నుంచి వచ్చి రాత్రి 12 గంటల సమయంలో గోదావరిలో వలలు వేయిస్తున్నారు. పోలవరం ప్రాజెక్టు గోదావరి బ్యాక్ వాటర్ ఉండి చాలా భయం కరమైన ఓబీ ఉన్నదని అక్కడ స్థానికలే చెబుతున్నారు.బొలెరో వాహనం చిన్న చేపలను బాక్సులతో తరలిస్తున్న విషయం తెలుసుకుని అధికారులు ఆ వాహనాన్ని పట్టుకొని కేసు కట్టి తెచ్చిన ఇరవై నాలుగు గంటల్లోనే అదే చేపల వేట కొనసాగిస్తున్నారు.అమాయకులను తీసుకువచ్చి రాత్రి సమయాల్లో వేట సాగిస్తుంటే ఏ క్షణాన ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. ఈ చేపల వేట నిషేదించకపోతే ఆ ఊబిలో కూరుకు పోయే అవకాశాలు తలెత్తుతాయని అంటున్నారు. కచ్చులూరు బోటు ప్రమాదంలో యాబైనాలుగు మంది మునిగిపోయి చనిపోయిన ఘటన ఇంకా కొంతమందిని కంటతడి పెట్టిస్తుంది.ఈ మధ్య పది రోజుల క్రితం రాజమహేంద్రవరం పడవ బోల్తా పడి నలుగురు చనిపోయిన సంఘటనలు కూడా ఉన్నాయి.వేటాడే వ్యక్తులకు ఏమైనా జరిగితే దీనిపై సంబంధిత శాఖ అధికారులు బాధ్యత వహించాల్సి ఉంది.

# రాత్రంతా నీటిలో నానబెట్టిన 4 ఖర్జూరాలను ఉదయాన్నే తింటే.. ఇన్ని లాభాలు ఉన్నాయా..?

ఖర్జూరాలు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ లభిస్తాయి. ఇవి ఎడారుల్లో పెరిగే మొక్కలు కనుక ఇతర దేశాల్లో పండించిన ఖర్జూరాలను మనం దిగుమతి చేసుకుని తింటుంటాం. ఖర్జూరాలలోనూ ఈత చెట్టు కాయల మాదిరిగా విత్తనాలు ఉంటాయి. టేస్ట్ కూడా ఈత కాయలను తిన్నట్లుగానే ఉంటుంది. ఖర్జూరాల్లో అనేక గ్రేడ్‌లు ఉన్న ఖర్జూరాలు కూడా ఉంటాయి. వాటి గ్రేడ్‌ను బట్టి ధర మారుతుంది. అయితే ఖర్జూరాలను రోజూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. వీటిల్లో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. ఖర్జూరాలను ఆహారంలో భాగం చేసుకుంటే శక్తి లభిస్తుంది. ఉదయం పూట వీటిని తింటే ఎంతో మేలు జరుగుతుంది.

**పోషకాలు అధికం..**

రాత్రంతా నీటిలో నానబెట్టిన ఖర్జూరాలు నాలుగింటిని ఉదయం బ్రేక్ ఫాస్ట్‌లో భాగంగా తినాలి. ఖర్జూరాలను ఉదయం తింటే శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. రోజంతా ఉత్సాహంగా, యాక్టివ్‌గా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. ఎంత పనిచేసినా నీరసం, అలసట అనేవి ఉండవు. ఖర్జూరాల్లో అనేక పోషకాలు ఉంటాయి. 100 గ్రాముల ఖర్జూరాలను తింటే సుమారుగా 1180 క్యాలరీల శక్తి లభిస్తుంది. కనుక రోజంతా చురుగ్గా పనిచేస్తారు. శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. 100 గ్రాముల ఖర్జూరాలను తింటే 75 గ్రాముల పిండి పదార్థాలు, 63 గ్రాముల సహజసిద్ధమైన చక్కెరలు, ఫైబర్ 8 గ్రాములు, కొవ్వులు 0.4 గ్రాములు, ప్రోటీన్లు 2.5 గ్రాములు, నీరు 21 గ్రాములు, విటమిన్ సి 0.4 మిల్లీగ్రాములు లభిస్తాయి.

**జీర్ణ సమస్యలకు చెక్..**

ఖర్జూరా చెట్లకు చెందిన లేత ఆకులను కొందరు కూరగా కూడా వండుకుని తింటారు. ఖర్జూరాలను రాత్రంతా నీటిలో నానబెట్టి మరుసటి రోజు ఉదయం వీటిని తింటే జీర్ణ సమస్యలు ఉండవు. మలబద్ధకం ఉన్నవారికి ఖర్జూరాలు చక్కని ఔషధంగా పని చేస్తాయి. ఖర్జూరాలను తినడం వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.అజీర్తి ఉండదు.తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. గ్యాస్, కడుపు ఉబ్బరం, అసిడిటీ నుంచి ఉపశమనం లభిస్తుంది. ఖర్జూరాలను తరచూ తింటుంటే పెద్ద పేగుల్లో ఉండే అల్సర్లు నయమవుతాయి. మలం కదలిక సరిగ్గా ఉంటుంది. క్యాన్సర్ రాకుండా రక్షిస్తాయి. గొంతు నొప్పి, గొంతులో మంట, గొంతులో గరగరగా ఉండడం వంటి సమస్యలు ఉన్నవారు ఖర్జూరాలను తింటుంటే ఫలితం ఉంటుంది.

**మూత్రాశయ సమస్యలకు..**

ఖర్జూరాలను ఆహారంలో భాగం చేసుకుంటే జలుబు, దగ్గు, అధిక కఫం వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది.



విరేచనాలు అయిన వారు ఖర్జూరాలను తింటుంటే ఫలితం ఉంటుంది. మూత్రాశయ సమస్యలను తగ్గించేందుకు కూడా ఖర్జూరాలను తినవచ్చు. వీటిని తింటే మూత్రం సాఫీగా జారీ అవుతుంది. మూత్రాశయ ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. ఖర్జూరాల్లో యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగానే ఉంటాయి. కనుక వీటిని రోజూ తింటే రోగ నిరోధక వ్యవస్థ మెరుగ్గా పనిచేస్తుంది. శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. ఇలా ఖర్జూరాలను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. అయితే డయాబెటిస్ ఉన్నవారు షుగర్ కంట్రోల్‌లో ఉంటే డాక్టర్ సూచన మేరకు వీటిని తినవచ్చు.

# గూగుల్ ప్లే స్టోర్ నుంచి మరో 331 డేంజరస్ యాప్స్ తొలగింపు.. కారణమిదే..

ప్రముఖ టెక్ సంస్థ గూగుల్ ఎప్పటికప్పుడు తన విధానాలను సమీక్షిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా గూగుల్ ప్లే స్టోర్ నుంచి 331 యాప్స్ తొలగించినట్లు ప్రకటించారు. ఆ వివరాలేంటో ఇక్కడ చూద్దాం.టెక్ దిగ్గజం గూగుల్ ఎప్పటికప్పుడు వినియోగదారుల రక్షణ కోసం అనేక చర్యలను తీసుకుంటోంది. ఇప్పటికే అనేక వీడియోలను యూట్యూబ్ నుంచి తొలగించగా, తాజాగా గూగుల్ ప్లే స్టోర్(Google Play Store) నుంచి మరోసారి 331 యాప్‌లు తొలగించబడ్డాయి. ఈ యాప్‌లు వినియోగదారుల వ్యక్తిగత సమాచారాన్ని, క్రెడిట్ కార్డ్ నంబర్లను ఫిషింగ్ దాడుల్లో దొంగిలించడానికి ప్రయత్నిస్తున్నట్లు గుర్తించబడ్డాయి. ఈ ఆపరేషన్‌ను "వేపర్" అనే కోడ్‌తో నిర్వహించారు.AS థ్రెట్ ల్యాబ్ పేరుతో పనిచేసే ఓ సురక్షిత వర్గం ఈ ప్రమాదకరమైన యాప్‌లను గుర్తించి గూగుల్‌కు తెలిపింది. మొదట్లో 180 యాప్‌లు ఉన్నట్లు తెలియగా, ప్రస్తుతం ఈ సంఖ్య చివరకు మొత్తం 331 యాప్‌లకు చేరింది. %×ూూ% థ్రెట్ ల్యాబ్ చేపట్టిన దర్యాప్తులో ఈ యాప్‌లు వినియోగదారులకు 20 కోట్లకు పైగా నకిలీ ప్రకటనలను పంపిస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. ఈ యాప్‌లను అత్యంత శ్రద్ధగా పరిశీలించిన తరువాత, ఇవి ఫిషింగ్ దాడులు చేస్తున్నట్లు స్పష్టమైన ఆధారాలు లభించాయి. ఈ యాప్‌ల ద్వారా వినియోగదారుల క్రెడిట్ కార్డ్ వివరాలు, పాస్‌వర్డ్‌లు, ఇతర వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని దర్యాప్తులో తేలింది.భద్రతా సంస్థ అయిన బిట్‌డెఫెండర్ కూడా ఈ యాప్‌లపై హెచ్చరికలు జారీ చేసింది. వారు చెప్పినట్లుగా, ఈ యాప్‌లు ఉపయోగదారులను మోసం చేస్తూ, వాస్తవంగా ప్రామాణిక, సురక్షితమైన వెబ్‌సైట్లుగా కనిపించే నకిలీ పేజీలు చూపించి, వాటిలో పర్సనల్, క్రెడిట్ కార్డ్ సమాచారాన్ని సేకరించేవన్నారు. ఈ 331 యాప్‌లు చాలా ప్రాచుర్యం పొందినవిగా ఉన్నాయని, చాలా మంది వినియోగదారులు వీటిని తమ ఫోన్లలో డౌన్‌లోడ్ చేసుకున్నారని గుర్తించారు. ఈ యాప్‌లు చాలా సందర్భాల్లో వినియోగదారుల ఫోన్లలో ఇన్ బిల్ట్ రూపంలో ఉంటున్నాయన్నారు.ఈ యాప్‌లన్నీ తమ పేర్లను మార్చుకునే అవకాశం కలిగి ఉన్నాయన్నారు. కొన్ని యాప్‌లు, యూజర్ పాస్‌వర్డ్‌లు సేకరించడానికి నకిలీ Facebook, YouTube వంటి పేర్లతో నకిలీ వెబ్‌సైట్లను చూపించినట్లు తేలిదన్నారు. ఈ యాప్‌లు సాధారణంగా తమను "హెల్త్ యాప్", "వాల్‌పేపర్ యాప్" లేదా "QR స్కానర్" వంటి ప్రయోజనాత్మక యాప్‌లుగా పరిచయం చేసుకున్నాయి. ఈ క్రమంలో అనేక మంది వినియోగదారులు వాటిని డౌన్‌లోడ్ చేసుకుని వినియోగించారు. అయితే, ఈ యాప్‌లు ఫోన్‌లో ఇన్ స్టాల్ చేసిన తరువాత, ఫేక్ యాడ్స్ చూపించి, పాస్‌వర్డ్‌లు దొంగిలించడానికి ప్రయత్నించారని వెలుగులోకి వచ్చింది.

విజేత
సోమవారం 24 మార్చి 2025
హైదరాబాద్



# ట్రంప్ కూతురుతో మామూలుగా ఉండదిక..



**అమెరికా** :అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమార్తె ఇవాంక ట్రంప్ (43) మరోసారి వార్తల్లో నిలిచారు. అయితే ఈసారి ఆమె రాజకీయాల ద్వారా కాకుండా తన అద్భుతమైన మార్షల్ ఆర్ట్స్ నైపుణ్యాలతో అందరినీ ఆశ్చర్యపరిచారు. ప్రాచీన సంప్రదాయ మార్షల్ ఆర్ట్ అయిన జియూ-జిత్సు (జుజుత్సు)లో ఆమె సాధించిన ప్రావీణ్యం ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది.ఇటీవల మియామీలోని ఓ వ్యాయామశాలలో ఇవాంక ట్రంప్ జుజుత్సు నైపుణ్యాలను ప్రదర్శించారు. బ్లూ బెల్ట్ ధరించిన ఆమె తన ప్రత్యర్థులను క్షణాల్లో మట్టి కరిపించారు. ఆమె కనబరిచిన హస్త లాఘవం, వేగం అందరినీ ఇంప్రెస్ చేశాయి. ఇవాంక ట్రంప్ జుజుత్సులో ఎంతటి బలం, క్రమశిక్షణ కలిగి ఉన్నారో ఈ వీడియో స్పష్టం చేస్తోంది.జుజుత్సులో బ్లూ బెల్ట్ సాధించడం అంత సులువైన విషయం కాదు. దీని కోసం ఎంతో సాధన, అంకితభావం ఉండాలి. ఇవాంక ట్రంప్ నిత్యం ఈ మార్షల్ ఆర్ట్‌ను సాధన చేస్తారని తెలుస్తోంది. ఆమె శిక్షణ పొందుతున్న వీడియోను చూసిన అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.గతంలో డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఇవాంక ట్రంప్ ఆయనకు సీనియర్ సలహాదారుగా సేవలందించిన విషయం తెలిసిందే. అయితే ప్రస్తుతం ఆమె రాజకీయాలకు దూరంగా ఉంటూ తన కుటుంబ బాధ్యతలకు, వ్యక్తిగత జీవితానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. తనకు లభించిన సమయాన్ని ఇలాంటి ఆసక్తికరమైన విషయాలపై వెచ్చిస్తూ తన నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటున్నారు.ఒకప్పుడు రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన ఇవాంక, ఇప్పుడు మార్షల్ ఆర్ట్స్ లోనూ తన ప్రతిభను చాటుకుంటున్నారు.

# కుప్పకూలిన 120 అడుగుల భారీ రథం..




**బెంగళూరు** :బెంగళూరు సమీపంలోని అనేకల్ తాలూకా హుస్కూరులో జరుగుతున్న ప్రసిద్ధ మద్దూరమ్మ జాతరలో ఊహించని ఘటన చోటుచేసుకుంది. ఆదివారం ఉదయం జాతరలో భాగంగా ఏర్పాటు చేసిన 120 అడుగుల భారీ రథం ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ఘటనతో భక్తులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.హుస్కూరులో ప్రతి సంవత్సరం మద్దూరమ్మ జాతరను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఈ జాతరకు చుట్టుపక్కల ఉన్న 10 గ్రామాల ప్రజలు తరలివస్తారు. జాతరలో భాగంగా భారీ రథాలను అలంకరించి ఊరేగించడం ఇక్కడి ఆచారం. ఈ సంవత్సరం కూడా జాతర కోసం గ్రామస్తులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఊరేగింపు కోసం నాలుగు రథాలను సిద్ధం చేశారు. ఈ రథాలను ట్రాక్టర్లు , ఎద్దుల సహాయంతో లాగడానికి సన్నాహాలు చేశారు.జాతరలో ప్రధాన ఆకర్షణగా నిలిచే 120 అడుగుల ఎత్తైన రథాన్ని తాళ్ల సహాయంతో పైకి లేపుతుండగా ప్రమాదం జరిగింది. రథాన్ని పైకి లేపుతున్న సమయంలో తాళ్లపై పట్టు కోల్పోవడంతో అది ఒకవైపు ఒరిగిపోయింది. క్షణాల్లోనే భారీ శబ్దంతో రథం నేలపై కుప్పకూలింది. ఈ హఠాత్ పరిణామానికి భక్తులు ఒక్కసారిగా పరుగులు తీశారు.ఈ ఘటనలో ఒకరు చనిపోయారు. మరికొంతమందికి గాయాలయ్యాయి. రథం కూలిన సమయంలో దాని సమీపంలో ఎక్కువ మంది భక్తులు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. అయితే, రథం కూలిన దృశ్యం అక్కడున్నవారిని తీవ్రంగా కలచివేసింది.ఏదైనా అపశకునం జరిగిందా? అని పూజారులు శాంతిపూజలు చేశారు.ఈ ఘటనపై స్థానిక అధికారులు స్పందించాల్సి ఉంది. రథం కూలడానికి గల కారణాలపై విచారణ జరిపే అవకాశం ఉంది. ఏది ఏమైనప్పటికీ, మద్దూరమ్మ జాతరలో చోటుచేసుకున్న ఈ ఘటన భక్తులను కలవరపాటుకు గురిచేసింది.

# 16 ఏళ్ల వాడితో 30 ఏళ్ల కింద లైంగిక బంధం.. ఐస్ ల్యాండ్ మంత్రి రిజైన్



**యూరప్** :పశ్చిమ దేశాల్లో చట్టాలు ఎంత కఠినంగా ఉంటాయో చెప్పే ఉదాహరణ ఇది.. ఎప్పుడో సాధారణ వ్యక్తిగా ఉన్నప్పుడు చేసిన తప్పు.. దేశ మంత్రి అయ్యాక కూడా వెంటాడుతుంది అనేందుకు సాక్ష్యం ఇది.. ఐస్ లాండ్.. ఉత్తర అట్లాంటిక్ మహా సముద్రంలోని ద్వీప దేశం. అగ్ని పర్వతాలు బద్దలయ్యే సందర్భంలో తప్ప పెద్దగా పేరు వినిపించని దేశం ఇది. తాజాగా ఈ దేశ ప్రధాని తన పదవికి రాజీనామా చేశారు. ఇది పురుష మంత్రి అయితే సమస్య కాకపోయేది..ఐస్ లాండ్.. అధికారిక నామం ది రిపబ్లిక్ ఆఫ్ ఐస్ లాండ్. యూరప్ లో జన సాంద్రత తక్కువగా ఉన్న దేశం. చురుకైన అగ్నిపర్వతాలు ఉండే దేశం ఇది. ఈ దేశ మహిళామంత్రి ఆస్టిల్డర్ లోవా థోర్స్‌డొట్టిర్.థోర్స్‌డొట్టిర్ 30 ఏళ్ల క్రితం అప్పటికి 16 ఏళ్లున్న బాలుడితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. అతడితో ఓ బిడ్డకు కూడా జన్మనిచ్చింది. ఈ విషయమై తీవ్ర వివాదం చెలరేగడంతో ఆస్టిల్డర్ మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది.థోర్స్‌డొట్టిర్ ప్రస్తుత వయసు 58. ఆమె 28 ఏళ్ల వయసులో ఉండగా 16 ఏళ్ల బాలుడితో సంబంధం పెట్టుకున్నది. అయితే, ఇప్పుడు మంత్రి ఆమె విద్య, శిశు సంక్షేమ శాఖలను చూస్తుండడం గమనార్హం. 30 ఏళ్ల కిందట ఆమె
మతపరమైన వర్గానికి కౌన్సిలర్ గా ఉండగా.. తన కంటే 12 ఏళ్లు చిన్నవాడైన బాలుడితో సంబంధం పెట్టుకుంది. కొంతకాలం తర్వాత వీరికి బిడ్డ కూడా జన్మించాడు.కొడుకు పుట్టాక తనను ఆమె దూరం పెట్టిందని బాలుడు ఆరోపించాడు. 18 ఏళ్ల పాటు కుమారుడి సంరక్షణకు డబ్బు చెల్లించినట్లు చెప్పాడు. అయితే, ఆస్టిల్డర్ మమ్మల్ని కలవనివ్వలేదని తెలిపాడు.
కాగా, ఐస్‌లాండ్ చట్టాల ప్రకారం.. మైనర్ తో గురువు లేదా సంరక్షకులు వివాహేతర సంబంధం పెట్టుకోవడం నేరం. అలా చేసినవారికి గరిష్ఠంగా మూడేళ్ల జైలు శిక్ష పడే అవకాశం ఉంది. అయితే, మంత్రి వ్యవహారాన్ని ఆమె బంధువు దేశ ప్రధానమంత్రికి చేరవేశారు. తాజా ఇంటర్వ్యూలో మంత్రి తప్పును అంగీకరించారు. విమర్శలు వెల్లువెత్తడంతో రాజీనామా చేశారు.

# న్యూమెక్సికోలో కాల్పుల కలకలం ముగ్గురు మృతి, 14 మందికి గాయాలు



**అమెరికా** :అమెరికాలో మరోసారి తుపాకీ సంస్కృతి విషాదాన్ని నింపింది. న్యూ మెక్సికో రాష్ట్రంలోని లాస్ క్రూసెస్ నగరంలో శనివారం జరిగిన సామూహిక కాల్పుల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, మరో 14 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన నగరంలోని యంగ్ పార్క్ అనే సంగీత, వినోద వేదికలో ఒక కార్యక్రమం జరుగుతుండగా చోటుచేసుకుంది.లాస్ క్రూసెస్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం యంగ్ పార్క్‌లో ఒక ఈవెంట్ జరుగుతుండగా ఒక్కసారిగా కాల్పుల శబ్దం వినిపించింది. వెంటనే అప్రమత్తమైన పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. దురదృష్టవశాత్తు ఈ ఘటనలో ఇద్దరు 19 ఏళ్ల యువకులు, ఒక 14 ఏళ్ల బాలుడు మృతి చెందారు.ఈ కాల్పుల ఘటనపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. నిందితులను గుర్తించేందుకు ప్రత్యక్ష సాక్షుల సమాచారాన్ని, ప్రజల సహాయాన్ని కోరుతున్నారు. ఘటనకు సంబంధించిన వీడియోలు లేదా ఫోటోలు ఉంటే పోలీసులకు పంపించాలని విజ్ఞప్తి చేశారు.లాస్ క్రూసెస్ నగరం దక్షిణ న్యూ మెక్సికోలో రియో గ్రాండే నది వెంబడి చివాహువాన్ ఎడారి ప్రాంతంలో, యూఎస్-మెక్సికన్ సరిహద్దుకు ఉత్తరాన సుమారు 66 కిలోమీటర్ల దూరంలో ఉంది. మెక్సికోలో గతంలో ఇలాంటి హింసాత్మక ఘటనలు అనేకం చోటుచేసుకున్నాయి. ఈ ఏడాది జనవరిలో ఆగ్నేయ మెక్సికోలోని విల్లాహెర్మోసా నగరంలో జరిగిన కాల్పుల్లో ఏడుగురు మరణించడం గమనార్హం.మరోసారి అమెరికాలో జరిగిన ఈ సామూహిక కాల్పుల ఘటన దేశంలో తుపాకీ నియంత్రణ చట్టాల ఆవశ్యకతను మరోసారి తెరపైకి తెచ్చింది.

# కన్నబాబుకు అసలు సిసలు పరీక్ష.. ఏం జరిగింది

**విశాఖ:**విశాఖలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు వైసీపీకి శరాఘాతంగా మారుతున్నాయి. ప్రస్తుతం విశాఖ కార్పొరేషన్‌లో వైసీపీ చక్రం తిప్పుతున్న విషయం తెలిసిందే. అయితే.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. స్థానిక సంస్థలపై ఆ పార్టీలు కన్నేశాయి. ఇది రాజకీయంగా సహజ ప్రక్రియే. దీనికి ఎవరిని తప్పుపట్టాల్సిన అవసరం లేదు. ఎవరి రాజకీయం వారిది. అయితే.. ప్రత్యర్థుల ఎత్తులను చిత్తు చేయాల్సిన బాధ్యత ఇవతలి పార్టీలపైనే ఉంటుంది. ఈ విషయంలో వైసీపీ చాలా వరకు నిద్రాణంలో ఉందన్న విషయం తెలిసిందే.ఇప్పటికే కర్నూలు సహా.. ఇతర స్థానిక సంస్థల్లో వైసీపీ బలం కోల్పోయింది. కొన్ని ఇప్పటికే టీడీపీ పరం అయిపోయాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడు వైసీపీకి దన్నుగా ఉన్న విశాఖ నగర పాలక సంస్థను కూడా దక్కించుకునేందుకు టీడీపీ తన ప్రయత్నా లు తాను చేస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా మేయర్ గోలగాని హరి వెంకట కుమారిపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు కూటమి పార్టీలు సిద్ధమయ్యాయి. దీనికి సంబంధించిన క్రతువును కూడా ముందుకు తీసుకువెళ్లాయి.



ఆమెపై అవిశ్వాసం పెట్టాలని కోరుతూ.. కలెక్టర్‌కు వినతి పత్రం కూడా సమర్పించారు.ఈ పరిణామాలు వైసీపీలో పెను కుదుపునకు దారితీస్తున్నాయి. గతంలో వైసీపీ ఉత్తరాంధ్ర ఇంచార్జ్‌గా ఉన్న వి. విజయసాయి రెడ్డి విశాఖ నగర పాలక సంస్థలో పాగా వేసేందుకు నానా తిప్పలు పడిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ఆయన పాదయా త్ర కూడా చేసి విశాఖ వాసులను ఆకట్టుకున్నారు. ఇక, స్థానికంగా నాయకులను కూడా తనవైపు తిప్పుకొని మొత్తానికి టీడీపీకి బలమైన కంచుకోటగా ఉన్న విశాఖ కార్పొరేషన్‌లో వైసీపీ పాగా వేసేందుకు అవసరమైన అన్నీ చేశారు. సాధించారు. ఇప్పుడు అలాంటి చోట కూటమి పాగా వేసేందుకు ప్రయత్నాలుచేస్తోంది.ఇదిలావుంటే.. ఉత్తరాంధ్ర జిల్లాల వైసీపీ ఇంచార్జ్‌గా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన మాజీ మంత్రి, కాపు నాయకుడు కురసాల కన్నబాబుకు ఆదిలోనే ఈ ఎఫెక్ట్ పెను ప్రభావం చూపించే అవకాశం ఉందన్న చర్చసాగుతోంది. ఆయన ఇంచార్జ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత.. ఒకే ఒక్కసారి ఇక్కడ మీటింగ్ పెట్టారు. ఇంతలోనే విశాఖ కార్పొరేషన్ రూపంలో పెను సమస్య కన్నబాబు మెడకు చుట్టుకుంది. ఇప్పుడు కూటమి పార్టీలు పెట్టిన అవిశ్వాసాన్ని ఎదుర్కొనడంతోపాటు.. మేయర్ పీఠాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. మరో ఏడాది పాటు సమయం ఉన్న నేపథ్యంలో కార్పొరేషన్‌లో వైసీపీ పట్టు చేజారుకోకుండా కూడా చూడాల్సిన బాధ్యత కన్నబాబుపైనే ఉండడం గమనార్హం. మరి ఆయన ఏం చేస్తారో చూడాలి.

# బీఆర్ఎస్-కాంగ్రెస్ బహిరంగ కాపురం కిషన్‌రెడ్డి

**హైదరాబాద్** :తెలంగాణ బీజేపీ చీఫ్, కేంద్ర మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి రాష్ట్ర అధికార, ప్రతిపక్ష పార్టీలపై నిప్పులు చెరిగారు. బీఆర్ ఎస్-కాంగ్రెస్‌లు నిన్న మొన్నటి వరకు తెరచాటు కాపురం మాత్రమే చేశాయని అందరూ అనుకున్నారని.. ఇప్పుడు బహిరంగ కాపురం మొదలు పెట్టాయని ఆయన వ్యాఖ్యానించారు. తమిళనాడు సీఎం స్టాలిన్ నిర్వహించిన అఖిల పక్ష సమావేశంలో వీరి సంగతి బట్టబయలు అయిందని ఆరోపించారు. రాష్ట్రానికి ఏదో జరిగిపోతున్నట్టు ఈ రెండు పార్టీలూ మొసలి కన్నీరు కారుస్తున్నాయని వ్యాఖ్యానించారు.



తమ అవినీతి, అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకు, ప్రజల మధ్య చర్చకు రాకుండా చేసుకునేందుకు డీఎంకే(తమిళనాడు అధికార పార్టీ) చేసిన ప్రయత్నంలో వీరంతా భాగస్వాములు అయ్యారని ఇతర పార్టీలపైనా కిషన్‌రెడ్డి నిప్పులు చెరిగారు. తెలంగాణ విషయానికి వస్తే.. బీఆర్ ఎస్, కాంగ్రెస్‌లు ఆది నుంచి చేతులు కలిపి రాజకీయాలుచేస్తున్నాయని.. బీజేపీ తరపునమొదటి నుంచి తాము చెబుతున్నామన్నారు. ఇప్పుడు అది నిజమైందని వ్యాఖ్యానించారు.దేశంలో పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై కేంద్ర ప్రభుత్వం ఇంకా దృష్టి పెట్టలేదని కిషన్ రెడ్డి చెప్పారు. అయినా.. ఇప్పుడే ఏదో జరిగిపోతున్నట్టు ఆయా పార్టీలు శోకాలు పెడుతున్నాయని దుయ్యబట్టారు. డీలిమిటేషన్ ప్రక్రియను కాంగ్రెస్ ప్రభుత్వమే గతంలో తీసుకువచ్చిందని ఆయన అన్నారు. ఇప్పుడు ఆ విధానాన్నే అనుసరించి.. పార్లమెంటు నియోజకవర్గాలను పునర్విభజించే అవకాశం ఉందని అయినా.. దీనిపై ఎలాంటి ప్రకటన చేయలేదన్నారు.
పునర్విభజన చేసినా.. దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయం జరగబోదని కేంద్ర ప్రభుత్వం చెబుతు న్న విషయాన్ని ఈ సందర్భంగా కిషన్ రెడ్డి ఉద్ఘాటించారు. తమిళనాడులో వచ్చే ఏడాది ఎన్నికలు ఉన్నాయని.. అక్కడి డీఎంకే నాయకులు దోచుకో-దాచుకో అన్నట్టుగా పాలన సాగిస్తున్నారని.. అందుకే ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. తమిళనాట కుటుంబ, కుంభకోణాల పాలన నిర్విఘ్నంగా జరుగుతోందని, దీనికి బీజేపీ అడ్డుకట్ట వేయనుందని అందుకే భయంతో ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. తెలంగాణలో బీఆర్ ఎస్ పార్టీ అధికారం కోసం తహతహలాడుతోందని దుయ్యబట్టారు.

# పోసాని విడుదల.. ఇక విడదల.. వైసీపీలో టెన్షన్



**గుంటూరు** :వైసీపీ నేతలను కేసులు వదలడం లేదు. విడతల వారీగా వంతుల వారీగా కేసులు, అరెస్టులతో ప్రభుత్వం ముప్పతిప్పలు పెడుతోంది. సినీ నటుడు, వైసీపీ నేత పోసాని క్రిష్ణమురళి బెయిల్ పై విడుదలయ్యేరని సంతోషిస్తున్న లోపే వైసీపీకి ప్రభుత్వం మరో షాక్ ఇచ్చింది. ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన మాజీ మంత్రి విడదల రజినిపై ఏసీబీ కేసు నమోదు చేసింది. మాజీ మంత్రితోపాటు ఐపీఎస్ అధికారి జాషువా, విడదల గోపి, పీఏ రామక్రిష్ణపై కేసులు నమోదయ్యాయి. దీంతో ఏ క్షణమైనా మాజీ మంత్రిని అరెస్టు చేసే అవకాశం ఉందంటూ ప్రచారం జరుగుతోంది.వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా, చిలకలూరిపేట నియోజకవర్గం పరిధిలోని యడ్లపాడు మండలంలోని శ్రీ లక్ష్మీబాలాజీ స్టోన్ క్రషర్ యజమానిని బెదిరించి రూ.2.20 కోట్లు వసూలు చేశారని మాజీ మంత్రి విడదల రజినిపై కేసు నమోదైంది. 2020లో ఈ ఉదంతం చోటుచేసుకోగా, గత ఏడాది కూటమి ప్రభుత్వం అధికాంలోకి వచ్చిన వెంటనే బాధితుడు ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంపై విజిలెన్స్ విచారణకు ఆదేశించిన ప్రభుత్వం వాస్తవాలు తెలుసుకుని తాజాగా ఏసీబీ కేసు నమోదుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ప్రభుత్వ ఆదేశాలు వచ్చిన తర్వాత మాజీ మంత్రి రజినిపై కేసు నమోదుకు గవర్నర్ అనుమతి తీసుకున్న అధికారులు తాజాగా కేసు నమోదు చేశారు. తన నియోజకవర్గం పరిధిలో వ్యాపారం చేసుకోవా లంటే తనకు రూ.5 కోట్లు ఇవ్వాల్సిందిగా అప్పట్లో మంత్రిగా ఉన్న రజిని బెదిరించారని బాధితుడు ప్రభుత్వానికి ఫిర్యాదు చేశాడు. అన్ని అనుమతులు ఉన్న తాను డబ్బులు ఎందుకు ఇవ్వాలని బాధితుడు ఎదురుతిరగగా, అప్పట్లో గుంటూరు విజిలెన్స్ ఎస్పీగా పనిచేసిన జాషువాను పంపి రూ.50 కోట్ల అపరాధ రుసుం విధిస్తానని బెదిరించినట్లు ఫిర్యాదు చేశారు. జాషువా బెదిరింపులతో తాను రూ.2 కోట్లు విడదల రజినికి, చెరో రూ.పది లక్షలు చొప్పున విడదల మరది గోపి, ఎస్పీ జాషువాకు ఇచ్చినట్టు బాధితుడు ఫిర్యాదు చేశారు. దీంతో అధికార దుర్వినియోగం, అవినీతి వ్యవహారాలపై మాజీ మంత్రి విడదల రజినితోపాటు ఐపీఎస్ అధికారి జాషువాలపై కేసులు నమోదయ్యాయి.

# అప్పుడు వైసీపీ.. ఇప్పుడు టీడీపీ.. పశ్చిమ పాలిటిక్స్ అంతే బ్రో

**గోదావరి జిల్లా** :పశ్చిమ గోదావరి జిల్లా పాలిటిక్స్ చాలా డిఫరెంట్ అనే పేరుంది. ఇక్కడ నాయకులు కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే విమర్శలు చేసుకుంటారు. గెలుపు గుర్రం ఎవరు ఎక్కినా.. తర్వాత.. సర్దుకుపోతారు. ఇది ఆదిగా అనాదిగా వస్తున్న సంప్రదా యం. కక్ష పూరిత రాజకీయాలు.. కిరికిరి రాజకీయాలు ఇక్కడి నాయకులకు తెలియవు. అంతా సర్దుకుపోవడం మాత్రమే ఇక్కడి నాయకులు రాజకీయంగా అబ్బిన విద్య. అలానే.. ఇప్పుడు కూడా రాజకీయాలు సాగిస్తున్నారు. గతంలో వైసీపీ నాయకులు ఇప్పుడు టీడీపీ నాయకులు సేమ్ టు సేమ్ పాలిటిక్స్ చేస్తూ.. రక్తికట్టిస్తున్నారు.ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలోని భీమవరంలో ఆక్వా, చేపల చెరువులకు ప్రసిద్ధి. ఎవరు అధికారంలో ఉంటే.. ఆ పార్టీ హవా ఇక్కడ సాగుతుంది. గతంలో వైసీపీ నాయకులు ఎక్కడపడితే అక్కడ చెరువు తవ్వేశారు. చివరకు జనావాసాలను కూడా ఆక్రమించారు. అయితే.. అప్పట్లో దీనిని రాజకీయం చేయాల్సిన టీడీపీ నాయకులు వారితో సర్దుకుపోయారన్న విమర్శలు వచ్చాయి. చివరకు ప్రజల్లో ఆగ్రహం, ఆవేదన రెండూ వచ్చినప్పుడు మాత్రమే ఇలాంటి తతంగాలు వెలుగు చూశాయి. ఇక, ఇప్పుడు టీడీపీ నేతల తీరు కూడా ఇలానే ఉంది.జిల్లాలో పలు చోట్ల నిబంధనలకు విరుద్ధంగా ఆక్వా చెరువులు తవ్వుతున్నారు. అనుమతి పొందినదాని కంటే ఎక్కువ విస్తీర్ణంలో తవ్వకాలు చేస్తున్నారు. కొన్నిచోట్ల అసలు అనుమతి లేకుండా ఇష్టారాజ్యంగా తవ్వేస్తున్నారు. వీటిపై ప్రత్యర్థి పార్టీ వైసీపీ నాయకులు మౌనంగా ఉంటారు. గతంలో తమకు సహకరించారన్న కృత జ్ఞత కావొచ్చు.. లేదా..



భవిష్యత్తులో తమదీ ఇదే విధానం అనుకుని ఉండొచ్చు. దీంతో స్థానిక ప్రజలు, రైతులు ఆందోళనకు దిగి రోడ్డెక్కిన సందర్భాలే కనిపిస్తున్నాయి.ఇక, అధికారులు కూడా ఎవరు అధికారంలో ఉంటే వారికి వత్తాసు పలకడం షరా మామూలే.మత్స్యశాఖలో కొందరు ఎఫ్‌డీవోలు, క్షేత్రస్థాయిలో వీఆర్వోలు నేతలకు వంతపాడుతున్నారనేది జిల్లా ఎరిగిన సత్యం. కాళ్ల, భీమవరం, ఆకివీడు, ఉండి, పాలకోడేరు, వీరవాసరం, గణపవరం, అత్తిలి మండలాల్లో ఎక్కువగా, పాలకొల్లు, నరసాపురం, ఆచంట నియోజకవర్గాల్లో కొన్నిచోట్ల ఈ తరహా తవ్వకాలు జరుగుతున్నాయి. వాస్తవానికి ఆక్వా చెరువులు తవ్వాలంటే తగిన అనుమతులు పొందడంతో పాటు జలవనరులు, నివాసాలలకు నిర్ణీత దూరం పాటించాల్సి ఉంది. క్షేత్ర స్థాయిలో ఇవేమీ అమలు కావడం లేదు. అయినా.. ప్రశ్నించేందుకు ప్రతిపక్షం గమనార్హం.

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL/2021/81079 ,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com